12000 మంది జనంఉన్నా మా పూరికి పోస్టాఫీసు లేదు.

సి. హెచ్. రాజనరసింహా రెడ్డి, సి. హెచ్. మోహన్‌రెడ్డి కుమారుడు, వంగపల్లి, రేఖర్ది పోస్టు, వయా మద్దూరు, జగానమ్ తాలూకా, (వరంగల్.)

గుత్తి గ్రామంలో రక్షిత నీటి పథకం: మంత్రి శ్రీ లక్ష్మణదాసు ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, డిసెంబరు 21 : గుత్తి గ్రామంలో రక్షిత నీటిపథకాన్ని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు ప్రారంభించారు.

సభకు రెవిన్యూ డివిజన్ ఆఫీసరు శ్రీ జి. టి. నరసింహాచార్యులు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీయుతులు సై. రామచంద్రయ్య, కె. లిమ్మారెడ్డి డి. హాజీ మహబూబ్‌ఎలా ప్రసంగించారు.

పథకం రు. 32 వేల రుణాలను, 350 ఎకరాల భూమిని మంత్రి ఈ సందర్భంగా పంచిపెట్టారు.

తిల్లపట్టణం కార్యదర్శి శ్రీ అల్లాల సుందరం, పంచాయతీరాజ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ యు. రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు. బి. డి. వో. శ్రీ వెమిలి లక్ష్మీనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీ డి. ఎస్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

ఇళ్లస్థలాల పంపిణీ

పట్టణంలో షికారి, కరిచె, వెనుకబడిన కులాలకు చెందిన 318 మందికి శాసన సభ్యుడు శ్రీ అనంత వెంకటరెడ్డి ఇళ్లస్థలాలు పంపిణీచేశారు.

సభకు జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ రాఘవ రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్. దొరస్వామిరెడ్డి, ఎస్. రామారావు, నరసింహాచార్లు, మల్లేశ్వరయ్య పాల్గొన్నారు. తహసిల్దారు శ్రీ మల్లయ్య వందన సమర్పణ చేశారు.

మార్కెట్ కమిటీ

కల్యాణదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎం. వి. రమణారెడ్డి ఎన్నికలు నిర్వహించారు. ఈ క్రింది వారు కార్యవర్గంగా నియమింపబడ్డారు, చైర్మన్ శ్రీ పాటిలి మల్లినగడు, వైస్ చైర్మన్ శ్రీ బుటా కృష్ణమూర్తి, సభ్యులు శ్రీయుతులు ఎం. భీమరావు, ఎ. జగన్నాథం, ఎం, నారాయణరావు, జె. రామేశ్వరరెడ్డి బి. లాల్యానాయక్, బి. ఒబయ్య, ట్రేడర్లు శ్రీయుతులు టి. ఆర్. వెంకటేశ్వర్లు, జయం సుబ్రమణ్యం శ్రీస్టి.

అమరజీవి ఆరాధన

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆరాధనను ఉరవకొండ గ్రంథాలయంవారు ఇటీవల ఏర్పాటు చేశారు.

సభకు శ్రీ నంద నారాయణప్ప అధ్యక్షత వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని గ్రంథాలయంలో ఆవిష్కరించారు. శ్రీయుతులు ఎస్. సుబ్బయ్య, ఆర్. బసన్న, ఎస్. నారాయణమూర్తి, కట్టం కృష్ణమూర్తి, ఉప్పర ఉరుకుందప్ప ప్రసంగించారు. శ్రీయుతులు రాప్తాటి నారిరెడ్డి, ఎ. వెంకటనారాయణ కవితా గానం చేశారు. శ్రీ గోపాల కృష్ణయ్య స్వాగతం పలికారు. శ్రీ నారాయణరెడ్డి వందన సమర్పణ చేశారు.

గీతోపన్యాసం

శ్రీ నాగ నాంకాశ్రమమున బ్రహ్మానందాశ్రమాధిపతులు శ్రీ శ్రీ శ్రీ భూమానంద స్వాములు ఒక సప్తాహంలోపల పాటు గీతోపన్యాసాలు చేశారు.

గీతామందిరంలో 5 రోజులు పాటు గీతాలయంలో ఉత్సవాలు నిర్వహించారు.

సాహిత్య గోష్ఠి

స్థానిక శ్రీకృష్ణదేవరాయ రసభారతి తెలుగు శాఖ ఆధ్వర్యంలో కవిసమ్రాట్ విశ్వనాథ వారి శ్రీ ముద్రామాయాణ కల్పవృక్షంపై గోష్ఠి ఏర్పాటు చేశారు.

పి. జి. సెంటరు అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం విశ్వనాథ చిత్రపటాన్ని ఆవిష్కరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. సభకు శ్రీ తుమ్మపూడి కోటీశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు తాటికొండ వెంకటకృష్ణయ్య, వేలూరపు రామకోటి శాస్త్రి ఉపన్యసించారు. కార్యకర్తలకు ఉపన్యాసకులకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ రమేష్‌నారాయణ మెమెంటోలు బహూకరించారు.

మూడవరోజు కార్యక్రమంలో శ్రీయుతులు పుల్లంపల్లి భరణియ్య, చెరుకపల్లి బమదగ్నిశర్మ, శ్రీ రాజుకోటిశాస్త్రి, అవ్వాడి గతమరావు పాల్గొన్నారు. శ్రీ కోటీశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పశువుల పంపిణీ

ఇటికలపల్లి, కొట్టాలపల్లి, యెర్రాయపల్లి, రిడ్డిపల్లి గ్రామాలలో ప్రాథమిక పాల సరఫరా కేంద్రాలకు ఎక్కువ పాల విత్పత్తి పశువులను డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. రాజలింగారావు ఇటీవల పంపిణీ చేశారు.

కరముక్కల గ్రామంలో ఆర్థిక కార్యక్రమం

ఉరవకొండ పంచాయితీ సమితిలోని కరముక్కల గ్రామంలో 20 సూత్రాల ఆర్థిక పథకానికి సంబంధించిన ఒక ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సభకు శ్రీ బి. కొండారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. ఎస్. గోపాలకృష్ణ, వై. ఎస్. నాయుడు, లక్ష్మీనారాయణ, వీరభద్రప్ప, చంద్రప్ప ప్రసంగించారు. శ్రీ ఓబయ్య వందన సమర్పణ చేశారు.

కాలేజి విద్యార్థుల సాంఘిక సేవ

ఉరవకొండ జూనియర్ కాలేజీ ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు 10వ వార్డు నందలి రోడ్లను మరమ్మతు చేశారు. అస్పృశ్యత, వరకట్న నిషేధ ప్రచారాలు తీసుకున్నారు.

అనంతపురంలో ఎన్. సి. సి. డివిజన్ సందర్భంగా ముగ్గురివాడలు ఖర్చులవలి, వీధులలో చెత్తను తీసివేశారు.

రుద్రంపేట పరిజన వాడలో కూడ విద్యార్థులు శ్రమదానం చేశారు.

పట్టణంలో ట్రాఫిక్ కంట్రోలు చేయడంలో 50 మంది విద్యార్థులు పోలీసులకు సహకరించారు.

సన్మానం

కర్నాటక సంగీత విద్వాంసుడు శ్రీ ఉడిపి బి. కృష్ణమూర్తికి పింటూ ధర్మప్రతిష్ఠానం త్యాగరాజ సంఘం, లలిత కళా కళాశాలవారు ఇటీవల సన్మానించారు.

శ్రీకృష్ణమూర్తి శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానము సంగీత కచేరి చేశారు. సభకు శ్రీ ఎస్. రామారావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఆర్. విఠలాచారి ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహింపబడింది.

తిరుపతిలో ఆఫీసులు: రెవిన్యూబోర్డుసభ్యునివిమర్శ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, డిసెంబరు 22: ఇక్కడ ఆఫీసులు విపరీతంగా ఏర్పాటు చేయబడుతూ ఉండటం తాను గమనించానని ఇది ఏ మాత్రమూ కాదని, చోటులేక పోవడం అన్న సమస్య దీనివల్ల తీవ్రతరం అవుతుందని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూబోర్డు ప్రధానసభ్యుడు భూమిశిస్తు, వాణిజ్యపన్నులు, ఆదాయపన్ను అభివృద్ధి శాఖల మిషనరు ఎ. కృష్ణస్వామి పేర్కొన్న లదివారం సాయంత్రం చంద్రగిరిలో ఎన్. జి. ఓ. ల భవనాన్ని అవిష్కరిస్తూ తెల్పారు. తిరుపతిలో వసతి సౌకర్యాలను మెరుగు పరిచేదాకా కొత్త కార్యాలయాలు ప్రారంభించరాదని, పట్టణం అడ్డదిడ్డంగా పెరిగిపోకుండా ఉండాలంటే ఇది అవసరమని ఆయన చెప్పారు.

రాయలసీమ జిల్లాలకు తాలూకా స్థాయిలో ఎన్. జి. ఓ. భవనం ఏర్పాటు చేయబడటం, ఇదే మొదటిసారి. తాలూకా షికారీలు ఉన్నారు. వీరికి తలా రు. 200 ఖరీదుచేసే పుస్తకాలు సప్లయ్ చేయబడ్డాయి. ఎన్. జి. ఓ. ల సంఘం (చంద్రగిరి) కార్యదర్శి శ్రీ డి. రంగన్న సేవికకు చదివారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎస్. రాజాజీ అధ్యక్షత వహించారు.

శ్రీ కృష్ణస్వామి మాట్లాడుతూ ఎన్. జి. ఓ. ల స్థితిగతులను మెరుగు పరచడానికి ఎక్కువ నిధులను కేటాయించబడేట్లు కృషి చేస్తానని తాను స్వయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉపభోక్తా సహకార కుటీరపరిశ్రమలు, వెనుకబడిన తరగతులకు చెందినవారికి రు. 1.73 లక్షల మేరకు నగదు, వస్తు రూపంలో ఆర్థిక సహాయం అందజేయబడింది. వీరు 136 మందికి పైగా ఉన్నారు. శ్రీ కృష్ణస్వామి ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్లు, శాంక్షన్ ఉత్తరువులు, పట్టాలు మున్సగునవి వారికి పంచిపెట్టారు. చంద్రగిరి ఎల్. డి. ఓ. శ్రీ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ రు. 1.73 లక్షలలో రు. 1,28,960 లను తిరుపతిలోని ఇండియన్ పోవర్‌సిస్ బాంకు, బాంక్ ఆఫ్ ఇండియా (లింక్‌రోడు బ్రాంచి) వచ్చాయని, ఇది ఎనభై శాతం ఉన్నదని, మిగతా ఇరవై శాతాన్ని మార్చిన భవనంగా షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతుల బుణసహాయ సంస్థల జిల్లా విభాగాలు సమకూర్చాయని చెప్పారు. ఈ నెలఖరులోగా మరికొంత మంచి ఎనభైమూడువేల రూపాయలు ఆర్థికసహాయం ఇవ్వబడుతుందనిఆయనతెల్పారు

ఆర్థిక సహాయాన్ని అందుకున్న వారిలో తిరుమల, తిరుపతిలో నివసించే 20 మంది షికారీలు ఉన్నారు. వీరికి తలా రు. 200 ఖరీదుచేసే పుస్తకాలు సప్లయ్ చేయబడ్డాయి. ఇండియన్ పోవర్‌సిస్ బాంకు ఏజెంటు శ్రీ రమేష్, మాజీ శాసన సభ్యుడు శ్రీ దామోదరం ఆర్. నాథమునిరెడ్డి, తదితరులు ప్రసంగించారు.

చంద్రగిరి తాలూకా ఎన్. జి. ఓ. ల సంఘం కేటాయించిన రు. 116 లకు డ్రాప్పును జిల్లా కలెక్టరు శ్రీ రాజాజీ శ్రీ కృష్ణస్వామికి సమర్పించారు. తాలూకా ఎన్. జి. ఓ. ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరయ్య వందన సమర్పణ కావించారు.

రేపు విడుదల

ఈదిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

అలంకార్ థియేటర్	-	విజయవాడ
శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్	-	గుంటూరు
రాజేశ్వరీ కళా మందిర్	-	విశాఖపట్నం
శ్యామలా టాకీస్	-	రాజమండ్రి
ఆనంద్ (ఏ. సి.) థియేటర్	-	కాకినాడ
రాధా థియేటర్	-	నెల్లూరు
మినర్వా టాకీస్	-	విజయనగరం
శ్రీ రామకృష్ణా టాకీస్	-	తెనాలి
శ్రీ గోపాలకృష్ణా టాకీస్	-	ఏలూరు
రాధిక థియేటర్	-	మచిలీపట్నం
శ్రీ వెంకట్రామా టాకీస్	-	భీమవరం
శ్రీ వెంకటేశ్వర థియేటర్స్	-	గుడివాడ
శ్రీనివాస మహల్	-	శ్రీకాకుళం
శ్రీ సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్	-	అనకాపల్లి
శ్రీ వెంకటేశ్వర డీలక్స్ థియేటర్	-	అమలాపురం
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	-	తణుకు
రామ్ తులసి థియేటర్	-	తాడేపల్లిగూడెం
రత్న మహల్	-	ఒంగోలు

★ ★ ★

దీపక్ మహల్	-	హైదరాబాద్
మీరా సినిమా	-	హైదరాబాద్
శోభన థియేటర్	-	హైదరాబాద్
అంజలీ థియేటర్	-	సికింద్రాబాద్

★ ★ ★

శ్రీ కృష్ణ కళామందిర్	-	వరంగల్లు
వినోద్ డీలక్స్ థియేటర్	-	ఖమ్మంమెట్టు
సంగం థియేటర్	-	బళ్ళారి
త్రివేణి థియేటర్	-	అనంతపురం
శ్రీ సాయిబాబా టాకీస్	-	కర్నూలు
సాయిబాబా మూవీలాండ్	-	కడప
గురునాథ్ టాకీస్	-	చిత్తూరు
ప్రతాప్ టాకీస్	-	తిరుపతి



ఈ రోజు రాత్రి 9.30 గం. లకు హైదరాబాద్, విజయవాడ వివిధ భారతిలో పై చిత్రం కథానాయిక కుమారి జయప్రద సమర్పించు ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

గంటల పంచాంగం

1976 డిసెంబరు 23 గురువారం
శ్రీవళనామ సం. పుష్య శుద్ధ తదియ
రా. 12.09, ఉత్తరాషాఢ సా. 4.20,
వర్జ్యం రా. 8—11 ల 9—44 కు.
1976 డిసెంబరు 24 శుక్రవారం
శుద్ధ చవితి రా. 10—56, శ్రవణం
ప. 3—30, వర్జ్యం సా. 7—30 ల
9—06 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులే యివి యెఱవరించిన
వరదర యుపాయమో తన మనంబు వికసుం ద
నొరులకు నవి పేయుకునికి
పరాయణమో పరమ ధర్మప్రముల కెల్లన్.
| మహాభారతము. |

శ్రీవళనామ సం. పుష్య శుద్ధ తదియ
గురువారం

శ్రీ చటోపాధ్యాయ వ్యూహం

మూతపడిన జూట్ జవుళి మిల్లులని పునరుద్ధరించటానికి ప్రభుత్వం ఒక త్రిముఖ వ్యూహాన్ని తయారుచేసినట్లు, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ చటోపాధ్యాయ ప్రకటించారు. తేలికగా అర్థం కావటానికి అంశాలకి అంకెలు ఇచ్చి చెప్పటం కొంత కాలంగా జరుగుతున్నదే. ఈ వ్యూహంలో కూడా మూడు అంశాలు కనిపిస్తాయి. మూతపడిన మిల్లులకి బాంకుల ద్వారా సహాయం ఇప్పించటం ఒక అంశం. ఇది సవ్యంగా చెయ్యకపోతే పెద్ద పరిశ్రమలలో కలిపివేయటం రెండవ అంశం. రెండూ విరుద్ధయోగమయితే ప్రభుత్వమే వాటిని తీసుకోవటం మూడవ అంశం. పారిశ్రామికోత్పత్తి సూచికల వివరాలు తీసుకుంటే 1951 నుంచి 1973 దాకా మొత్తం అన్నిటికీ సంబంధించిన ఇండెక్స్ లేక సూచిక 54.8 నుంచి 200.6 కి పెరిగింది. నూలిక లోహాల సూచిక 46.5 నుంచి 216.5 కి పెరిగింది. పెట్రోలు సూచిక 11.0 నుంచి 232.8 వృద్ధి చెందింది. వస్త్రాలది 1961 లో 104.8 ఉంటే 1973 లో 114.1 మాత్రమే ఉంది. జూట్ సూచిక కూడా 1973 లో 96.8 కన్నా లేదని తెలుస్తుంది. ఒకప్పుడు ఈ రెండు పరిశ్రమలూ దేశానికి 'మాతృ పరిశ్రమలు'గా పరిగణింపబడేవి. ఇవి బాగా వీగుమతి కల పరిశ్రమలుగా ఉండేవి. ప్రపంచంలోని స్థితులు మారినకొద్దీ వీటి పరిస్థితి కూడా మారుతూ వచ్చింది. జూట్ బదులు ఇతర పదార్థాలు వాడుకలోకి రావటం, ఇతర దేశాలలో ఉత్పత్తి పెరిగి పోటీ అధికం కావటం ఇవి క్షీణించటానికి కొంతవరకు కారణాలు. ఇవి కాక ఈ పరిశ్రమలలో మిల్లుల యంత్రసామగ్రి పాతబడటం కూడా ఒక ముఖ్యమయిన కారణం అనాలి. ఆధునిక యంత్రసామగ్రిని వెల కొల్పిన వస్త్ర ఏదీ అంతగా ఇబ్బందులకి గురి కావటం లేదని చెప్పబడుతోంది. ఈ సందర్భంలో కేంద్ర గణాంక సంస్థ వెలువరించిన కొన్ని వివరాలు గమనించ తగినవని అనిపిస్తుంది. 1960-61 నుంచి 1974-75 ల కాలంలో సరాసరి భారతీయుడి తలసరి ఆదాయం సంవత్సరానికి రు. 2-50 చొప్పున రు. 305.60 నుంచి రు. 341.40 కి వృద్ధి చెందింది (ధరలు 1960 - 61 సంవత్సరానివి) 1964-65 నుంచి 1974-75 కాలం వివరాలు ఇంకా విరుత్సాహకరంగా ఉన్నాయి. ఈ కాలంలో సరాసరి తలసరి ఆదాయం సంవత్సరానికి 60 పైసలు మాత్రమే పెరిగింది. ఆహారంమీద సరాసరి భారతీయుడి ఖర్చు 1965—66 లో రు. 158 ఉంటే 1973-74లో రు. 173 ఉంది. ఈ వ్యయం పెరిగింది కాని వస్త్రాల మీద వ్యయం తగ్గింది. రవాణా, ప్రయాణాల మీద ఖర్చులు పెరిగాయి. ఈ ధోరణులకీ జూట్, వస్త్ర పరిశ్రమలు క్షీణించటానికి సంబంధం ఉండక తప్పదు. ఇటీవల కొంత కాలంగా ప్రభుత్వం విధానాలు పరిశ్రమలకి సహాయపడేట్టుగా ఉన్నాయని చెప్పబడుతోంది. ఈ విధానాలు ఏవో ఇంకా స్పష్టంగా తేలియటంలేదు. అయినప్పటికీ శ్రీ చటోపాధ్యాయ ప్రకటించిన వ్యూహం పనిచేస్తుందని ఆశించాలి.

శ్రీశైలం గుడి మరమ్మతుకు నిధులు: ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

నూర్కపూరు, డిశంబరు 22: శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానం కైలాసద్వారాన్ని, పంచమఠాలను మరమ్మత్తు చేయడానికి నిధులు మంజూరు చేయాలని, సిబ్బందికి ఇళ్ళు నిర్మించడానికి బడుగులకు ఉపాయం ఋణసహాయాన్ని మంజూరు చేయాలని ధర్మకర్తలు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు విజ్ఞప్తి చేశారు. దేవస్థానం బస్సులను జాతీయం చేయకుండా మినహాయించాలని, రాష్ట్రాల మధ్య దేవస్థానం బస్సులను నడుపడానికి పర్మిట్లు ఇవ్వాలని, దేవస్థానం నిర్మాణాలను విస్తరించడానికి శిఖరశంకు వద్ద రెండువేల ఎకరాలను మంజూరు చేయాలని కూడా వారు కోరారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో దేవస్థానం తాలూకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడానికి తగిన స్థలాలను ఇవ్వాలని శ్రీశైలంకు అధ్యక్షులు మంజూరు చేయాలని వారు అభ్యర్థించారు.

ముఖ్యమంత్రి వారి కోర్కెలను పరిశీలనగా పని వాటిని పరిశీలించడానికి వాగ్దానం చేశారు.

వెంగళరావు దంపతులు, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ టి. మోహనయ్యలతో కలసి మంగళవారం ఉదయం 5 గంటలకు శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని సందర్శించి మల్లికార్జునస్వామికి, భ్రమరాంబకు అభిషేకం, అర్చనలు చేయించారు. ప్రారంభంలో దేవాదాయశాఖ కమిషనరు శ్రీ కె. పురుషోత్తం నాయుడు, కార్యనిర్వాహకాధికారి శ్రీ టి. సూర్యయ్య, ధర్మకర్త లక్షణుడు అధ్యక్షుడు శ్రీ కె. వి. కృష్ణమూర్తి నాయుకత్వంలో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీయుతులు బి. సంధ్యమపుత్రేశ్వరరావు, కె. వి. రమణయ్య, కాటి వెంకటరత్నం, ఓ. వి. రమణయ్య, గంట్యాన సూర్యనారాయణలతో కలిసి ముఖ్యమంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం ఇచ్చారు.

దేవాదాయశాఖను స్వీకరించిన పిమ్మట ముఖ్యమంత్రి శ్రీశైలాలను సందర్శించడం దే మొదటిసారి.

విజయనగర సామ్రాజ్య స్థాపనకు ప్రేరకులు

— ఒక పరిశీలన

విజయనగర సామ్రాజ్య స్థాపనకు ప్రేరకులెవరను విషయముపై శ్రీ శాంతవీర గారి ఆంగ్ల వ్యాసమును అనువదించిన శ్రీ హనుమచ్ఛాస్త్రిగారి వ్యాసమును పత్రికలో చదివిన పిమ్మట కొన్ని సందేహములు కలిగినవి.

విజయనగర సామ్రాజ్యము క్రీ. శ. 1836 హరిహర బుక్కరాయలచే స్థాపించబడిన విషయము జగమెరిగిన సత్యం. అటుపిమ్మట క్రీ. శ. 1865 వరకూ హరిహర రాయల చేతను క్రీ. శ. 1865 నుండి క్రీ. శ. 1376 వరకు బుక్కరాయల చేతను సామ్రాజ్యము విస్తరింపజేయబడినది.

క్రీ. శ. 1379లో బుక్కరాయలు మరణించినట్లు శాసనాధారములున్నవి.

బుక్కరాయల కుమారుడగు కుమార కంపరాయల పత్ని అయిన గంగాదేవి రచించిన మధురా విజయములోని "అసాధారణ సర్వజ్ఞుం విజితత్వర్య కులగేహం క్రియాశక్తిగురుం వందే త్రిలోచన మివాపరం" అను వర్ణన క్రియాశక్తి బిరుదమును పొందిన విద్యారణ్యుల గురించేనని చారిత్రకులభిప్రాయ పడుతున్నారు.

మాధవ మంత్రికి క్షేత్ర లింగమును ప్రసాదించినట్లు గం పాలోముచ్చలి అగ్రహారమందలి శాసనములోని క్రియాశక్తి దేవుడు శ్రీ శాంతవీరగారభిప్రాయపడినట్లు కాలగురువు కాదని కుమారకమని కర్ణాటక ప్రాంతములోని గాథలు చెప్పుచున్నవి.

సారల శాసనము [ఎపిగ్రాఫియా కర్ణాటిక వలుమ్ VIII సంఖ్య 375] హరిహరకుండలి శాసనము [ఎపిగ్రాఫియా కర్ణాటికా వంపుటి XI సంఖ్య 23] చెన్నరాయప్పట్నం తాలూకాపాలికేరి శాసనము [ఎపిగ్రాఫికా కర్నాటికా సీరీస్ నం. 256]లో మార్గదర్శకుడని గురువని వర్ణింపబడిన క్రియాశక్తి దేవుడు విద్యారణ్యులే గాని తదితరులు గాదు.

చేళుకుక్కలు, కుంటేలు కథలు, కట్టు కథలు కావన్న గాక, విజయనగర సామ్రాజ్య స్థాపన పాఠాలయందు [క్రీ.శ. 1836] విద్యారణ్యులు హరిహరబుక్కలలో ఉండినారని ప్రముఖ చారిత్రికులు నిరూపించినారు.

శ్రీ శాంతవీర పేర్కొనిన క్రియాశక్తి ఒక్కడే అనుటకు ఎట్టి ఆధారములు లేవు.

అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకాలో క్రీ. శ. 1836—51 ప్రాంతంలో నిర్మింపబడినదిగా చారిత్రికులు పేర్కొంటున్న శ్రీ చెన్నకేశవాలయంలోని చెన్నకేశవ విగ్రహం శ్రీ క్రియాశక్తి ప్రతిష్ఠించినదనుటను నిరూపించు శాసనములుఅదేవాలయ కుడ్యములపై మన్నవి. అట్టి పెక్కు దేవాలయములు, జలాశయములు ఈతనిచే నిర్మింపబడినవి.

ధర్మవరం చరిత్రలో ఈతనిని క్రియాశక్తి అని పేర్కొనిరి.

కావున క్రియాశక్తి ఒకరు కాకపోవుట, చిరుదు కావచ్చునన్న అనుమానం కలుగుతున్నప్పుడు శాసనములలో పేర్కొనబడిన క్రియాశక్తి దేవుడు, విద్యారణ్యస్వామి ఎందుకు కాకూడదు? ఈ విషయమయి చారిత్రిక పరిశోధకులు పరిశోధనకు దిగి మూతన అంశములను నేటి తరానికి అందివ్వగలరని విశ్వసిస్తున్నాను.

-పాయసం సుబ్రహ్మణ్యం

మంగళవారం తెప్పోత్సవం ప్రారంభం

తిరుమల, డిసెంబరు 22: ఇక్కడి పుష్కరిణిలో ప్రతి మంగళవారం జరిపే తెప్ప ఉత్సవం ఈ మంగళవారం ప్రారంభించబడింది. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. ఎస్. గోపాలరాజు ప్రారంభోత్సవం జరిపారు. 5 వేల మంది భక్తులు యాత్రికులు, స్థానికులు వీక్షించారు. దేవతా విగ్రహాలను వుంచిన తెప్పను పుష్కరిణిలో మూడుచుట్లు తిప్పారు. (స్వ. వి.)

గనిలో ప్రమాదం: ఇద్దరి దుర్మరణం

ధన్‌బాద్, డిశంబరు 22: ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్సుకు సంబంధించిన నాగేశ్వర్ సత్‌గ్రాం బొగ్గు గనిలో ఒక బాంబులరు పేలి, ఆవి వ్యాపించిన కారణంగా ఇద్దరు గని కార్మికులు మరణించారు. అందులో ఆస్ట్రేలియు మేనేజరుతోసహా 147 మంది గనిలో చిక్కుబడిపోయారు.

అయితే గనిలో చిక్కుకుపోయిన వారి నందరినీ రక్షించడం జరిగిందని గనుల భద్రతా వ్యవహారాల డైరక్టరు శ్రీ బి. ఎం. భట్ చెప్పారు.

ప్రాణాలు తీసిన పందెం

ఏలూరు, డిశంబరు 21: సరదాకోసం వేసుకొన్న పందెంలో ప్రాణాలు పోయిన సంఘటన తెలియవచ్చింది.

ఇక్కడకు సమీపంలో నిడుమాలంలో పాలెంకు చెందిన ఇద్దరు గొడ్లనుకాసే బాలురు,పొలంలో వున్న విద్యుత్ స్తంభం ఎక్కే విషయంలో, పందెం వేసుకొనగా, వానిలో ఒకడైన పెరుమాళ్ల వెంకటేశ్ (10) ముందుగా స్తంభం ఎక్కి పైకంటా వెళ్లేసరికి విద్యుత్ తీగలు తగిలిన కారణంగా పైనుండి క్రిందపడ్డాడు. తర్వాత స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చబడగా మృతిచెందాడు.

భారతీయ శాస్త్రవేత్తలను స్వదేశం రప్పించటానికి ప్రయత్నం: శుక్లా వివరణ

రాయపూర్, డిశంబరు 22: విదేశాలలో స్థిరపడివున్న భారతీయ శాస్త్రవేత్తలను తిరిగి స్వదేశానికి రప్పించటానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మహాదార, పరిశోధనాశాలమంత్రి శ్రీ వి. సి. శుక్లా మంగళవారం ఇక్కడ అన్నారు.

భారతదేశానికి చెందిన శాస్త్రవేత్తలు పలువురు విదేశాలలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారని వారిని తిరిగి స్వదేశానికి రావలసినదిగా ఆహ్వానించటం జరుగుతుందని ప్రభుత్వ స్వేచ్ఛ కళాశాల వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ శుక్లా ఆ విధంగా అన్నారు. భారతదేశ పునర్నిర్మాణానికి మన ప్రజలకు వారి సేవలు ఎంతో అవసరమని అన్నారు.

ఖాదీ కార్యకర్తలు ప్రభుత్వ సహాయం స్వీకరించరాదు

పొనార్, డిసెంబరు 22: ఖద్దరుగురించి ప్రచారం చేసే ఖాదీ కార్యకర్తలు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని తీసుకోరాదని భూదానోద్యమ నాయకులు ఆచార్య వినోబా భావే సూచించారు.

ఖాదీ గ్రామోద్యోగ సిబ్బంది సభలను మంగళవారం నా దిక్కడ ప్రారంభిస్తూ ప్రభుత్వం నుంచి ఎప్పుడైనా సహాయం స్వీకరిస్తే ఫరవాలేదని అయితే అదే పనిగా తీసుకోవడం యుక్తం కాదని శ్రీ భావే అన్నారు. ఖాదీ కేవలం ఒక సహాయాన్నో కొన్ని వేలమందికి ఉపాధినో కల్పించే సాధనం కాదని, గ్రామాల స్వయం సమృద్ధిని స్వావలంబనను సాధించడానికి తగిన శక్తిని ఉత్సాహాన్ని ప్రజలలో పెంపొందించడం ఖద్దరు ఉద్యమ లక్ష్యమని ఆయన చెప్పారు.

ఖద్దరు వాడకాన్ని పెంపొందించడానికి ఎక్కువ మంది ప్రజలు ఖద్దరు వస్త్రాలను ధరించేట్లు చేయడానికి చిత్తశుద్ధిగల కార్యకర్తల బృందం ఇప్పుడు అవసరమని ఆయన అన్నారు. ఖాదీ వల్ల ప్రస్తుతతరానికి కొందరికి ఉద్యోగాలు లభించినప్పటికీ ఈ రంగంలో ఉపాధికల్పన విస్తృతాత్మకంగా లేదని ఆచార్యభావే అన్నారు.

గ్రామాలలో స్వయంసమృద్ధిని సాధించడానికి ఖద్దరును సాధనంగా వినియోగించాలని మహాత్మాగాంధి ఆశించారని ఆయిన అన్నారు. ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో క్రమపద్ధతి ప్రకారం అమలు పరచడానికి గాను ప్రతి గ్రామంలోనూ ప్రజలు తాము అనుసరించదగు వ్యక్తి నొకరిని ఎంచుకోవాలని ఆచార్యభావే అన్నారు. ఈ పథకాన్ని అన్ని గ్రామాల ప్రతినిధులూ చేపట్టినట్లయితే గ్రామ ప్రాంతాలలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ఆయన అన్నారు.

శాకట్టు నగలతో వ్యాపారి పరారీ

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు, డిశంబరు 22: కొన్ని వేల రూపాయల విలువచేసే బంగారు నగలు, యితర నగలతో అదృశ్యమైపోయిన సికింద్రాబాద్ తాకట్టు వ్యాపారికోసం నగర పోలీసులు వెతుకుతున్నారు. మార్కెట్ పోలీసులు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటునుండి సోదా వారంటు తీసుకొని, ఆ వ్యాపారి దుకాణం తాళం పగులగొట్టి చూచారు. అంగడిలో దిండ్లు మాత్రం కనిపించాయి.

రు. 20 వేలు విలువచేసే బంగారు నగలు తాకట్టు పెట్టిన ఒక స్త్రీ చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని, పోలీసులు వారాలు అయి వ్యాపారికోసం వెతుకుతున్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. కృష్ణమూర్తి, ఎస్. ఐ. శ్రీ పాండురంగారెడ్డి సహాయంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హుస్సేన్‌సాగర్‌లో శవం

చిల్డ్రన్స్ పార్కు సమీపాన హుస్సేన్ సాగర్‌లో ఒక యువతి శవం తేలుతూ కనించింది. ఈ సంగతి తెలియగానే పోలీసులు వచ్చి శవాన్ని బయటకు తీసి శవ పరీక్షకు పంపించారు. ఆమె ఎవరో గుర్తించడానికి వీలుగా ఆ మృతదేహాన్ని శవాల గదిలో ఉంచారు.

పోలీసులు చెప్పిన దానినిబట్టి ఈ యువతి వయసు 22—25 సంవత్సరాల మధ్య ఉంటుందని తెలిసింది. ఎత్తు 5 అడుగుల రెండు అంగుళాలు. అందంగా ఉంటుంది. ముస్లిం స్త్రీ అవచ్చునని అనుకుంటున్నారు.

చిత్రవిచిత్రం

కొత్త దర్శకుడు... కొత్త వాళ్లు

ప్రముఖ స్థానం వహిస్తూ వస్తున్న దర్శకుడు శ్రీ సి. ఎస్. రావుపద్మ రెండు చిత్రాలకు సహాయకుడుగా పనిచేసిన ఎం. మారిబాబు, ఎం. వెంకటరావు ఒక కొత్త దర్శకులు ఎం. చిత్రాలు విర్మాతలు వీ. గోపీనాథ్, అబ్దుల్ ఎమీన్, శ్రీ జి. శ్రీనివాసరావు, మారిబాబులను దర్శకుడుగా ఎంపిక చేసినట్లు డిశంబర్ పదవీరావ లోజనే చెప్పారు.

"సంఘం చెడిపింది" చిత్రాలో కొత్త ముఖాలు రచన, చక్రవర్తి సంగీతం సమకూర్చారు.

చిత్రం షూటింగు ఆంధ్రదేశంలోని ముఖ్య కేంద్రాలలో జరుగుతుందని, ఈ చిత్రంలో కొత్త పరిస్థితులు కూడా వుంటాయని తెలిపారు.

పట్టభద్రుడు

దర్శకుడు మారిబాబు హిందూపురం ఉన్నత పాఠశాలలో బి. ఎ. డిగ్రీ పొందారు. ఇంగ్లీషు లిటరేచర్‌లో పట్టభద్రుడయ్యారు.

మిత్రుల ప్రోత్సాహంతో, తాను చిత్ర బాధ్యతను స్వీకరించినట్టు తెలిపారు.

-శ్రీనివాస్.

వరదబాధితులకు విద్యార్థినులచే బట్టల పంపిణీ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, డిశంబరు 22: శ్రీ పద్మావతి మహిళా కళాశాల విద్యార్థినులు వరద బాధితుల కొరకు ఇక్కడ పాత్రబట్టలకు వెళ్ళి, వీధివీధి తిరిగి బట్టలు సేకరించారు. కళాశాలసిబ్బంది విద్యార్థినులు ఎన్.సి. విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం (ఎన్. ఎస్. ఎస్) డైరక్టరు శ్రీ ఎం. డి. నారాయణ నాయుడులతో కలసి వారివారి వరదదెబ్బ తిన్న శ్రీకాళహస్తి చుట్టు ప్రక్కల గ్రామాలకు వెళ్ళి వరద బాధితులకు బట్టలు పంచిపెట్టారు. బట్టలు పంచిపెట్టి బడినవారు వెలుగుపందల మందికి పైగా ఉన్నారు. ఈ కళాశాల విద్యార్థులు మరి జనవరి నెలలో మళ్ళీ ఇలువంటి ఉదమాన్ని నిర్వహిస్తారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల బృందం శ్రీ రామచంద్రరెడ్డి నాయకత్వంలో ఈ వరదకే బట్టలు సేకరించి శ్రీ కాళహస్తి చుట్టు ప్రక్కల గ్రామాలలోని వరద బాధితులకు పంచిపెట్టింది.

"సినిమాతారలంటే అందమైన పిల్ల దొరికితే చేసుకోవద్దు గురూ!— వాళ్లని చెంతన పెట్టుకొని రోడ్డుమీద పడవేయడానికి చాలా ఇబ్బంది పడతారు!"

ఆకాశవాణి

గురువారం 23-12-76

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని ఏకాంతసేవ, తరంగాలు 6—55 శ్రీకాకుళం జిల్లా సమాచారవేళ 8—30 శాంతాచక్రవర్తి : గానం
మ. 11—45 ఉన్నత పాఠశాలలకు: పంచికా కార్యక్రమం: ఆదర్శగ్రామం అంటే ఎలా వుండాలి.? 12—05 ప్రాథమిక పాఠశాలకు మన పండుగ— క్రిస్మస్. 12—40 కార్మికుల కార్యక్రమం 1—20 పాడి—పంట 1—30 గ్రామలక్ష్మి మా అనుభవాలు— కుటుంబనియంత్రణవల్లలాభంపొందిన వారితో పరిచయాలు.
సా. 5—15 కర్ణాటక సంగీతం 5—30 సంస్కృత పరిచయం 8—00 తరంగ్ అంతరం —నాటిక 8—15 సంగీత సాహిత్య సౌరభం 9—30 జాతీయనాటకం,

హైదరాబాదు-బి

ఉ. 9—05 అజమత్ హుస్సేన్‌ఖాన్: గానం .
మ. 1—45, 8—45 వాద్య సంగీత 2—00 ఫిల్మ్‌గానే 2—30 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 2—50, సా.8—35 సుగమ్ సంగీ.
సా. 8—05 విజ్ఞాన్‌సార్—హిందీకార్యక్రమం 9—00 షరాఫత్ హుస్సేన్‌ఖాన్:గానం 9—30 సైరంగ్.

యువవాణి

ఉ. 7—05 సా. 6—10 కర్ణాటక సంగీతం 7—20 పాశ్చాత్య సంగీతం 7—50 రేడియో కళాశాల చిత్రసీమ 8—30 యూనిఫైటీకే తల్పా కేలియే
సా. 5—30 ఉర్దూ కార్యక్రమం. 7—05 పల్లెపట్టు భువనగిరి యువజన మండలి సభ్యుల సమర్పణ చిత్రసీమ, క్రీడాలోకం.

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని వెంకటాద్రి స్వామికీర్తనలు సన్నుతి గీతాలు 7—30 సంగీత శిక్షణ (జానియర్లకు) 7—45 ఒక్కొక్క మెట్టు సమర్పణ: ప్రయాగ రామకృష్ణ 8—30 మ. 12—05 గరగపాటి సత్యనారాయణ: నాద స్వరం.
మ. 11—45 ఉన్నత పాఠశాలలకు 1—20 పసిడి పంటలు 1—30 గ్రామ లక్ష్మి .
సా. 5—15, సా. 6—30 యువవాణి 5—30 సంస్కృత పరిచయం 5—45 బడేగులాం అలీఖాన్ : గానం 7—15 పంట సీమలు, గిరిజనాభివృద్ధి గిరిజన మహిళా సంఘం పరిచయం గరికపాడు వ్యవసాయ క్షేత్రంలో సాగునీటి సద్వినియోగావలితాలు— జి. రాఘవేంద్రరావుతో సంభాషణ 9—15 పి. జగదీశ్వరరావు ప్రసంగం.

కడప

ఉ. 6—10 భక్తిరంజని: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి కృతులు 6—40 సుబ్బా షితాలు ఎస్. సుందరాచారి 7—30 కర్ణాటక సంగీతం చిట్టిబాబు : వీణ 8—30 చిత్రమంజరి.
మ. 12—05 సంగీతామృతం: వీణ గాయత్రి : వీణ 1—00 చిత్రలహరి
సా. 5—45 మధురస్మృతి 6—05 స్థానిక ప్రకటనలు 6—50 రాయలసీమ ధరలు 7—15 పాడి పంటలు రైతులు ప్రశ్నలకు జవాబులు ఆయకట్టు అభివృద్ధి ప్రాంతాలు— పాలం పనులు చర్చ, నిర్వహణ వి. వి. సుబ్బన్న 8—15 పుస్తక పరిచయం (మిగతా కార్యక్రమాలు హైదరాబాదువలె)

మద్రాసు-ఎ

ఉ. 8—00 సా. 5—10 8—00, 9—30 సంగీతోత్సవం.

మద్రాసు-బి

మ. 1—30 మహిళా మండలి—స్త్రీల కార్యక్రమం, పెరటి తోట ఎ. మభద్ర ప్రసంగం, క్రిస్మస్ గేయాలు.

రాశిఫలం

23-12-76 గురువారం

తేది సం. 1898 పుష్య మాసం 2

మేషం:— ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృషభం:— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం :— ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

కర్కాటకం:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు.

సింహం:— వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. దైవకార్యాలు వెత వేరతాయి.

కన్య:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మూతన వ్యవహారాలు లాభిస్తాయి.

తుల:— మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

వృశ్చికం :— సంతోషకరమైన వార్తలను వింటారు. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది.

ధనుస్సు:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

మకరం:— మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంచగలదు. సాటివారిలో గౌరవం బాగుంటుంది.

కుంభం:— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. అధికవ్యయం జరుగుతుంది.

మీనం:— సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

-మహేష్

గోదావరిడెల్టాలో రెండవ పంట

ఆయ్యా, గోదావరి సెంట్రల్, పశ్చిమ డెల్టాలలో పెర్మనెంట్ జోన్ రోటేషన్ ఏరియా భూములకు దాన్యాసాగుకు నీటి సరఫరా యుంటుందని ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించియున్నారు. కాని, గోదావరి ఆనకట్టకు గండి పడిన సందర్భములో రైతాంగము, ముఖ్యముగా ప్రతి కాలువకు శివారు గ్రామముల (టైలెండ్ విలేజి) రైతాంగమునకు నీటి సరఫరా విషయములో సందేహస్పదులై, దాన్యా సాగుకు అవాసక్తులై యున్నారు ఈ పరిస్థితిలో ప్రభుత్వము గోదావరి డెల్టాలో రెండవపంట సాగుకు నీటి సరఫరాకు హామీగా (క్రాప్‌ఇన్సూరెన్సు ప్రకటించి రైతాంగాన్ని దాన్యా సాగుకు సన్నద్ధం చేయాలి లేదా అచరణలో ఎంత విస్తీర్ణం మేరకు నీటి సరఫరా చేయగలరో నిర్దిష్టంగా హామీ ప్రకటించ గలవదులకు కోరుచున్నాను.

వడ్డి రాంబాబు, శివదేవుని, చిక్కాల, వ. గో. —534241.

తుపాన్ భీభత్సం

ఆర్యా, ది. 4.11.76న సంభవించిన తుపాను భీభత్సంలో మా గ్రామంలోని చాలామంది యిళ్ళు కూలిపోయినవి. అధికారులు వచ్చిన నష్టం వివరాలు వ్రాసుకొని వెళ్లినారు. తరువాత అధికారులు ది. 30. 11. 76న వచ్చి నష్టపోయిన కొంతమంది తుపానుబాధితులకు ఒక్కొక్కరికి యాభై రూపాయలు చొప్పున సహాయముగా యిచ్చినారు. మా గ్రామంలోని ముఖ్యముగా చేనేత పారిశ్రామికులు ఎక్కువ. ఎక్కువగా నష్టపోయిన వారికి చాలా మందికి సహాయం ఏమీ అందలేదు. పైగా ముఖ్యమంత్రి గారు, చేనేత మంత్రిగారు నష్టపోయిన వారికి ఒక్కొక్కరికి నూటయాభై రూపాయిలు సహాయం చేస్తున్నట్లుగా ప్రకటించినారు. మా గ్రామం వారికి యాభై రూపాయిలు మాత్రమే ముట్టినవి. కనుక ప్రభుత్వం వారు యీ విషయాన్ని పునః పరిశీలన జరిపి నష్టపోయినా కూడా సహాయం అందని వారికి సహాయం అందేటట్లు చేయవలసినదిగా కోరుచున్నాను. చేసే సహాయం కొంచమే అయినా సక్రమంగా జరిగేలా చూడగలరని ప్రభుత్వం వారిని విక్కిలి ప్రార్థించు చున్నాను.

పిచ్చుక లింగరావు (వాలు, శ్యాంప్రసాద్ పీవర్సు కో ఆపరేటివ్ సొసైటీ, డైరెక్టర్, పోలవరం, కృష్ణా జిల్లా.

చేనేతవారికి సాయం

ఆర్యా, నేడు తుఫానుల వల్ల ఆంధ్రదేశంలో రైతాంగం విశేషంగా నష్టపడినది. వారితోపాటు చేనేత వారు యితర బలహీన వర్గాల వారు కూడా అనేక బాధలకు గురియైనారు.

యీ సమయంలో రైతాంగానికి ఆదుకున్నట్లే, నష్టపడిన యితర వర్గాల వారిని కూడా ఆదుకోవడం ఎంతో అవసరం.

ప్రభుత్వం చేనేత వస్త్రముల విడుదలకు, రిబేటు సౌకర్యం కలిగిస్తేనే తప్ప, బట్టలు అమ్ముడు పోవు. కనీసం కేంద్ర సంస్థానికైనా స్పెషలు రిబేటు 20 శాతం చొప్పున పండుగ వెళ్లేవరకు యివ్వడం చాలా అవసరం.

ప్రభుత్వం వారు జిల్లాలలో ఏర్పాటు చేసిన ఫెడరేషనుల వల్ల యింతవరకు ప్రయోజనం కలుగలేదు. యీ క్లిష్ట పరిస్థితులలో వారికి కూడా పెట్టుబడి క్రింద కొంత ధనాన్ని యిచ్చి చేనేత వస్త్రోత్పత్తి దారుల వద్దవున్న నిల్వలను వెంటనే కొనుగోలు చేయించాలి.

అక్కల వాలయ్య, పెరాల,

కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణకు భక్తుల విరాళాలు

హైదరాబాదు, డిశంబరు 22: శ్రీకాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణ నిధికిగాను ఆంధ్రపత్రిక కార్యాలయానికి నేడు అందిన నగదు కొన్ని విరాళాల వివరం క్రింద ప్రచురిస్తున్నాం:

ప్రారంభనిల్వ రు.	220,449—70
శ్రీ కొండూరు శంకరలింగం పరంగల్	25—00
మొత్తం రు.	2,20,474—70

మాడూరి సమస్య

పెలగని మాసా
మసీదు దీపాలు
(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా పంచాయతీవారు మా గ్రామానికి వీధి దీపాలు వేయించారు కాని అవి వెలగటం లేదు.

మాదల తిరుమలరావు, మాసా మసీదు, మామిడాల పొన్నూ (కర్నూలు)

కలివరంనుంచి ప్రయాణం

మా వూరి నుంచి రాగోలు పోయే రోడ్డు స్థితి ఏమీ బాగాలేదు.

జె. లక్ష్మణమూర్తి, కలివరం, వయా దూసి ఆర్. ఎస్. (శ్రీకాకుళం)

తోలేరు సమస్య

మా వూరిలో రోడ్ లేదు. బాగా కొత్తి అంతా బురద.

గిడుతూరి నారాయణరావు, 10వ తరగతి, వ. ఉ. పి. తోలేరు, వయా వీరవాసరం, భీమవరం తాలూకా (ప.గో.)

అయోధ్యకాండ

యాబిజాల పద్మనాభస్వాములు

55 వ సర్గ

ఆరోప్య సీతాం ప్రథమం
సంఘాటం పరిగృహ్యతా
తతః ప్రతే

రాయదుర్గంలో అంతరరాష్ట్ర ఎన్.ఎస్.ఎస్. సేవా శిబిరం

తిరుపతి, డిసెంబరు 22: జాతీయ సేవా పథకం (ఎన్. ఎస్. ఎస్.) ద్వారా రేపటినుంచి అనంతపురంలోని రాయదుర్గం నియోజకవర్గంలో ఒక అంతరరాష్ట్ర శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి సేవాదళ్ళు పాల్గొంటారు. ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు పాల్గొంటారు.

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎన్. ఎస్. ఎస్. డైరెక్టర్ (శ్రీ ఎం. డి. నారాయణ నాయుడు ఈ కార్యక్రమం వివరాలను పత్రికా ప్రతినిధులకు మంగళవారం సాయంత్రం తిరుపతిలో తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వం కేటాయించిన 400 ఎకరాల భూమికి వలంటీర్లు నీటి కాలువను త్రవ్వుతారని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని వారిలో 40 మంది బాలికలని ఆయన తెలిపారు.

జనవరి 4వ తేదీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు. రేడియోల్లో సర్వేలు జిల్లాలలో వివిధ శాఖల అధ్యక్షతన ఈ రకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఒక్కొక్క శిబిరంలోనూ 200 మంది విద్యార్థులు పాల్గొంటారని (శ్రీ నారాయణనాయుడు తెలియజేశారు. రేడియో జిల్లా వెన్నూరు వద్ద, కర్నూలు జిల్లా ఆదోనిలో వద్ద, నెల్లూరు జిల్లాలో అమంచెర్ల వద్ద, చిత్తూరు జిల్లాలో నేమూరు గ్రామం వద్ద ఈ అంతర రాష్ట్ర సేవా శిబిరాలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

వెన్నూరు వద్ద విద్యార్థులు రోడ్డును నిర్మిస్తారని, హరిజనవాడకు నీరు దొరకక ఈ రోడ్డును కడతారని ఆయన చెప్పారు. ఆదోనిలో 500 ఎకరాలకు నీటి కాలువను తవ్వుతారని, అమంచర్లలో కుష్ఠురోగుల పునరావాసానికి కేటాయించిన 200 ఎకరాల భూమిని బాగు చేస్తారని, నేమూరులో సెంట్రల్ రోడ్డు నుంచి గ్రామంలోకి రోడ్డును వేస్తారని ఆయన తెలియజేశారు.

ఈ శిబిరాలు గాక శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో మరో 13 శిబిరాలు నిర్వహించబడతాయి, ఈ శిబిరంలో ఒక్కొక్క శిబిరాలు విద్యార్థులు 50 మంది పాల్గొంటారని, ఆయన తెలియజేశారు. అన్ని శిబిరాలు జనవరిలో ప్రారంభమవుతాయని ఆయన తెలియజేశారు.

నారాయణఖేడ్‌లో కవిసమ్మేళనం

నారాయణఖేడ్ మెట్రిక్ డిసెంబరు 21: ఇటీవల భక్తుడ మెట్రిక్‌లో కవి సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చిన (శ్రీ శీతలుకూటి సాంబశివరావు, ప్రారంభోపన్యాసం చేశారు. (తిరుమల శేషాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యం. వీరయ్య, డి. వెంకట రమణర్మ, యం. అంజయ, సిద్ధిరెడ్డి కొల్లాపు, కె. నరసింహారావు, కుమ్. పాండురంగం, లక్ష్మీసాగర్, కె. రామానుజాచారి, కృష్ణమూర్తి, బి. అనంతరాజశర్మ, జి. పర్వతం, బలరీమరావు, వి. నాగభూషణాచారి, వి. (బహ్మయ, విరించి, వి. నారాయణ ముద్దుగవారు కవితాగానంలో పాల్గొన్నారు. (శ్రీ కృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

ఎ. వి.

ఊటుకూరు

కరీంనగర్ జిల్లా ఊటకూరు గ్రామంలో పోస్టాఫీసు పార్లమెంటు సభ్యుడు (శ్రీ తులసీరాం (ప్రారంభించారు.

పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్.కె. గోపాల్ సభకు అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు (శ్రీ వి. రాజేశ్వరరావు, (శ్రీయుతులు పి. విరంజన్ కె. సాయిరెడ్డి ఎ.కె. విశ్వనాథరెడ్డి, టి. (శ్రీరాంరెడ్డి (ప్రసంగించారు. సర్పంచ్ (శ్రీ ఎమ్. రంగారెడ్డి వందన సమర్పణ చేశారు.

రామారెడ్డి

నిజామాబాదుజిల్లా రామారెడ్డి (గ్రంథాలయ శాఖ వార్షికోత్సవాలు పంచాయతీ అధ్యక్షుడు (శ్రీ శాయన్న అధ్యక్షతన ఇటీవల నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను (శ్రీ జి. సత్యనారాయణ ఆవిష్కరించారు. ఇక్కడ నిర్వహించిన మిడిల్ పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులు ఎ. రాజేశ్వర్‌శర్మ, జి. రమణాదేవి, కుమారి బి. అనసూయ, లలిత, కె. ఈశ్వరయ్య, (ప్రేమలకు బహుమతులు పంచిపెట్టారు. (శ్రీ జి. యాదగిరి వందన సమర్పణ చేశారు.

20 అంశాల కార్యక్రమం: కామకోటి పీఠాధిపతి హర్షం

తంజావూరు, డిసెంబరు 22: పేదలకు సహాయ పడేందుకు రూపొందించబడిన 20 అంశాల కార్యక్రమం పట్ల కంచి కామకోటి పీఠాధిపతి (జయేంద్ర సరస్వతి అమితానందం వెల్లడించారు.

తిరువాయూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అమలు జరిపే వారు అంతఃభావంతో కృషిచేయడం అవసరమని స్వామివారు అన్నారు. లేనివారికి జీవం పోయడమే యీ కార్యక్రమం ముఖ్యోద్దేశమని, స్వాతంత్ర్యానంతరం పేదల సంక్షేమానికి సాధ్యమైనదంతా కేంద్రం సమకూరుస్తున్నదని ఆయన అన్నారు.

నాగార్జున బాంకు 13-వ శాఖ ప్రారంభోత్సవం

మిర్యాలగూడ, డిసెంబరు 22: నల్గొండ జిల్లాలోని మునుగోడు పంచాయితీసమితి పరిధిలోని "సమసాన్ నారాయణపురం" గ్రామములో రాష్ట్ర రవాణా శాఖామాత్యులు (శ్రీ చెర్లపాలెం పద్మయ్య 13 వ నాగార్జున గ్రామీణ బాంకును (ప్రారంభించారు.

నవ స్థాపన నారాయణపురం, మునుగోడు, నవుటుప్పల గ్రామాలకు అందవలసిన బ్యాంకు సౌకర్యం కల్పించగలమని మంత్రి ఈ సందర్భంగా గట్టి హామీ ఇచ్చారు.

శాసనసభ్యుడు (శ్రీ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ డబ్బును పొదుపుగా వాడుకుంటూ బాంకులో ఎక్కువ డిపాజిట్లు చేసేందుకు (ప్రయత్నించమని కోరారు. సభకు అధ్యక్షత వహించిన శాసనసభ్యుడు (శ్రీ పి. రామచంద్రరెడ్డి, యువజన కాంగ్రెసు కార్యకర్తలు (గామాల్లో చొచ్చుకుపోయి బాంకులబుణాలు దుర్వినియోగం కాకుండ, బకాయిదార్లకు, పరిశీలనకు అందేటట్లు చేయాలని కోరారు.

బాంకు బ్రాంచి మేనేజర్ (శ్రీ బలశౌరి బాంకును (ప్రారంభించిన మొట్టమొదటి రోజునే 2 వందల ఎకౌంట్లు తెరవబడ్డట్టు తెలిపారు. బాంకు చైర్మన్ (శ్రీ మధురాజ బప్పయ్యగారు చెబుతూ 'పాగోరారం' పిర్యాలగూడ సమీపంలోని "దామరచర్ల" (గామాల్లో శాఖను తెరుచుటకు తమ్మట్టు చెరలు చేశారు. పార్లమెంట్ సభ్యుడు (శ్రీ రామకృష్ణారెడ్డి, రాష్ట్రయువజన కాంగ్రెసు (శ్రీ కొప్పుగవి పోగిరరావు (ప్రసంగించారు.

మంత్రి 2 లక్షల 85 వేల రూపాయల విలువగల ఋణపత్రాలను 127 మంది బలహీన వర్గాలవారికి పంచిపెట్టారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ, హరిజనుల సేవా సహకారసంఘాలు మరియు నష్టపరులు రైతుల సంస్థలు పాల్గొనగలరు అందజేశారు.

మంత్రి (శ్రీ పద్మయ్య సమీపంలోని కంచెర్ల (గామంలో 'కంచెల్లి' అనే పేరు అనుపట్టుకు శంకుస్థాపన చేశారు. 1.47 లక్షలతో తయారయ్యే ఈ అనుపట్టు క్రింద 225 ఎకరాలు సాగు అవుతుంది.

అనంతరం మంత్రి దోమడుగు (గామంలో యువజన కాంగ్రెస్ కార్యాలయాన్ని (ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు (శ్రీ పాండురెడ్డి (ప్రభావ కార్యదర్శి (శ్రీ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

చిలకలూరిపేట వద్ద పడిన రాకెట్ పరిశీలనకై శ్రీహరికోట కేంద్రానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 22: శుక్రవారం వాడు చిలకూరి వద్ద పడిన ఒకటన్నర అడుగుల వ్యాసం గల గోళము (బల్బు) చిలకలూరిపేట పరిసర (గామప్రజల గమనపరంలో పడిన రాకెట్, బ్యాటరీ బస్సు (శ్రీహరికోట నుంచి వదలబడినవై ఉంటవని అని గురి తప్పి లక్ష్యం పడివుంటవని తాను అభిప్రాయపడుతున్నట్లు ఆయా (ప్రదేశాలలో ఆ వస్తువులను పరిశీలించి వచ్చిన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (శ్రీ వి. పి. టి. నాయర్ యీ విలేకరికి ఒక (ప్రత్యేక గుప్తిలో తెలియజేశారు.

రాకెట్‌పై రవ్వలే, ఇంజిన్లు లక్షరూపాలో ఉన్నవి గుర్తులను ఈ (ప్రతినిధి చూశాడు. అవి ఇనుము తగిలి, ఉక్కుతగిలి చెయ్యబడినవిగా కనిపించలేదు. ఏవో (ప్రత్యేక లోహంతో చెయ్యబడినవిగా తోస్తున్నది.

బ్యాండ్‌మైన ధ్వనితో అవి పడినట్లు స్థానికులు చెప్పారు.

(శ్రీహరికోట రాకెట్ కేంద్రం వారికి (శ్రీయార్ ఒక రేడియో సందేశం పంపారు. చిలకలూరిపేట వచ్చి వస్తువులను పరీక్షించవలసిందిగా అయన వారి కోరారు. గూడూరు డి. ఎస్. పి. నెల్లూరు ఎస్. పి. కూడ (శ్రీహరికోట వారితో సంబంధం పెట్టుకుంటున్నారు.

రాకెట్, గోళం చిలకలూరిపేట పోలీసు స్టేషన్‌లో ఉన్నాయి. బల్బుపై "పైలట్ పెర్సనల్ డివైస్" అని వుంటుందని అక్కడి వారు భావిస్తున్నారు. అది పడిన చోట అరు అడుగుల అగాధాన్ని ఈ (ప్రతినిధి చూచాడు.

విశాఖలో రోడ్డుప్రమాదాలు ఇద్దరి మృతి

విశాఖపట్టణం, డిసెంబరు 22: ఇటీవల జరిగిన రెండు రోడ్డు (ప్రమాదాలలో ఒక ఆరేళ్ళబాలుడు, మరొకవ్యక్తి మరణించారు. అందుగురు కాలీలకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

పోలీసుల సమాచారం (ప్రకారం: ఇటుకలు వేసుకుని పట్టణానికి వస్తున్న ఒక లారీ అదుపుతప్పి మ్యాలునుంచి వస్తున్న ఎన్. వెంటపోమేశ్వరరావు అనే బాలుడిమీదనుంచి పోయింది. మరికొంతదూరంవెళ్ళి లారీ (పక్కకు ఒరిగి పోయింది. పైన కూర్చున్న కూలీలు క్రిందపడగా అందరుగురికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

పడుతున్న బస్సునుంచి దిగబోయి మోహన్‌సింగ్ అనే 35 ఏళ్ల వ్యక్తి క్రింద పడి తలకాలి మరణించాడు

నగర వార్తలు

ముఖ్యమంత్రి (శ్రీ జలగం వెంగళరావు ఈరోజు ఉదయం 9—30 గం.కు బోర్డు ఆఫ్ రెవిన్యూ ఆఫీసు ఆవరణలో నిర్మితమయ్యే కమ్మర్షియల్ టాక్సెస్, ఎక్సైజు బిల్డింగు కాంప్లెక్సుకు శంకుస్థాపన చేస్తారు. అర్బన్‌కమిషనర్ (శ్రీ పి. రంగారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు. రెవిన్యూమంత్రి (శ్రీ పి. నరసారెడ్డి, ఎక్సైజు శాఖామంత్రి (శ్రీ పి. పురుషోత్తమరెడ్డి సభలో (ప్రసంగిస్తారు.

★ ★ ★

పురపాలక, నీటి వసులశాఖ ఈనెల 19వ కాచిగూడలోని శాస్త్రినగర్ హరిజనవాడలో కొత్తగా ఒక నీటి కుళాయిని ఏర్పాటు చేయటానికి మంజూరు చేసింది. సంఘ సేవకులు (శ్రీ టి. పాపయ్యపాత్రు, (శ్రీ కె. బాలస్వామి (శ్రీ వి. రామదాసు ఈ కుళాయి నిర్వహణకు సహకరించారు. హరిజన వాడ కార్యకర్తలు (శ్రీ కె. చెన్నయ్య, ఎన్. వీరయ్య గట్టిపని చేయటంలో ఇది సఫలీకృతం అయింది.

కార్మికమంత్రి (శ్రీ టి. అంజయ్య ఈ కుళాయి మంజూరు విషయంలో ఆ శాఖకు సిఫారసు చేశారు. (శ్రీ కె. చెన్నయ్య వందన సభ అర్పించారు.

★ ★ ★

(గంథాలయ శాస్త్ర కేంద్ర సంస్థవారు (గంథాలయ శాస్త్రంలో సర్టిఫికేటు కోర్సును జనవరి 8 నుండి నిర్వహిస్తారు. అడ్మిషన్లు తీసుకునే గడువు తేదీని డిసెంబరు 30 వరకు పొడిగించారు. ఇందులో చేరువారు అడ్మిషను ఫారాలు, సిలబసు తదితర వివరాలు వారర్‌హాల్ (ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సాయంత్రం 6 గం. నుండి 8 గం. వరకు పొందవచ్చు.

★ ★ ★

ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి అధ్యక్షుడు (శ్రీ కె. కె. రెడ్డి ఆంధ్ర బాంకు 498వ (బాంచి యొక్క మసాబ్ టాంకు ఆంధ్ర బాంకు కార్యాలయానికి బుధవారం (ప్రారంభోత్సవం చేశారు. బాంకు డైరెక్టరు (శ్రీ ఎల్. బుల్యయ్య సభకు అధ్యక్షత వహించారు. అసిస్టెంటు జనరల్ మేనేజరు (శ్రీ ఎస్. అరవింద రెడ్డి బాంకు విస్తరణ కార్యక్రమాన్ని వివరించారు. (ప్రాంతీయ మేనేజరు (శ్రీ వి. ఎస్. ఆర్. మూర్తి కూడ సభలో (ప్రసంగించారు. బాంకు ఏజంటు (శ్రీ కె. సుభాష్ చంద్రరెడ్డి వందన సమర్పణ చేశారు.

సిద్దిపేట బ్లాకు యూత్ కాంగ్రెస్‌కార్యనిర్వాహకవర్గం

సిద్దిపేట, డిసెంబరు 22: సిద్దిపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం (శ్రీ ఎ. సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారిని కార్యనిర్వాహక కమిటీకి నియమించారు. కార్యదర్శి (శ్రీ సిహెచ్. శివప్రసాద్‌రెడ్డి, కోశాధికారి (శ్రీ మహేందర్‌రావు కార్యవర్గ సభ్యులు. (శీయుతులు ఎస్. ఉమారెడ్డి, ఎ. భూపతిరెడ్డి, మాధవరెడ్డి.

సిద్దిపేట బ్లాక్‌లోని 14 (గామముల యువజన కాంగ్రెస్ కార్యవర్గములకు ఈ క్రిందివారిని ఎన్నిక చేశారు.

దుల్మాల్‌రెడ్డిపేట— అధ్యక్షుడు: (శ్రీ పి. వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు (శ్రీ యస్. లాలచంద్రం, కార్యదర్శి (శ్రీ తిరుపతిరావు. సంయుక్త కార్యదర్శి (శ్రీ యస్. భూపతి. కోశాధికారి (శ్రీ ఇ. శంకరయ్య.

మేడిపల్లి— అధ్యక్షుడు: (శ్రీ సిహెచ్. భాంగారెడ్డి, ఉపాధ్యక్షుడు (శ్రీ సిహెచ్. ఆదిరెడ్డి. కార్యదర్శి (శ్రీ యం. సత్యనారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శి (శ్రీ యం. నారాయణ రెడ్డి. కోశాధికారి (శ్రీ యం. నారాయణ రెడ్డి.

కుకునూర్‌పల్లి— అధ్యక్షుడు (శ్రీ యం. డి. షెకీరీడి, ఉపాధ్యక్షుడు (శ్రీ యం. గౌరయ్య. కార్యదర్శి (శ్రీ పి. వెంకటరావు, సహాయ కార్యదర్శి (శ్రీ పి. లక్ష్మి నర్సింహచారి. కోశాధికారి (శ్రీ జి. సుబ్బయ్య.

మిడిపడిగ— అధ్యక్షుడు (శ్రీ పాలుబాబు, ఉపాధ్యక్షులు (శ్రీ లస్సీర్. కార్యదర్శి (శ్రీ యలీ. సత్యనారాయణ, సహాయ కార్యదర్శి (శ్రీ కె. అంజనేయులు, కోశాధికారి (శ్రీ సిహెచ్. వాగయ్య.

వెంకటపూర్— అధ్యక్షుడు (శ్రీ ఎం. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు (శ్రీ బలి వర్సయ్య, కార్యదర్శి (శ్రీ టి. రాంరెడ్డి, సహాయ కార్యదర్శి (శ్రీ ఎ. రాజయ్య. కోశాధికారి (శ్రీ సి. మాధవరెడ్డి.

నేమునంగట్టు— అధ్యక్షుడు (శ్రీ టి. రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు (శ్రీ టి. వెంకటేశం, కార్యదర్శి (శ్రీ పద్మంతరెడ్డి, సహాయ కార్యదర్శి (శ్రీ టి. కైలాసం, కోశాధికారి (శ్రీ పి. విన్న వర్సయ.

బూపూర్— అధ్యక్షుడు (శ్రీ భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు యస్. జనార్దన్ రెడ్డి, కార్యదర్శి ఎ. చంద్రారెడ్డి, సహాయ కార్యదర్శి (శ్రీ కె. సుత్తయ్య, కోశాధికారి (శ్రీ ఎ. చంద్రమౌళి.

రామునిపట్లు— అధ్యక్షుడు (శ్రీ వి. లాజయ్య, ఉపాధ్యక్షులు పి. వెంకటయ్య, కార్యదర్శి పి. బాలయ్య, సహాయ కార్యదర్శి వి. చిన్న రాజయ్య, కోశాధికారి డి. రాజిరెడ్డి.

రజకుర్లపల్లి— అధ్యక్షుడు ఎ. శంకరయ్య, ఉపాధ్యక్షులు యస్. సిద్దేశ్వర్‌రావు, టి. (ప్రతాపరెడ్డి, కార్యదర్శి ఎ. పండరి, సహాయ కార్యదర్శి బి. రాములు, అర్గనైజర్ ఆర్. సదవరి, కోశాధికారి బి. శివయ్య.

ఖాజీపూర్— అధ్యక్షుడు కె. రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు డి. బస్వరెడ్డి, కార్యదర్శి సోమిరెడ్డి, తుల్జారెడ్డి, సహాయ కార్యదర్శి కె. మల్లయ్య, కోశాధికారి మాదిరెడ్డి రాంరెడ్డి.

పొన్నాల— అధ్యక్షుడు (శ్రీ పి. వాసుదేవరెడ్డి, ఉపాధ్యక్షులు జి. విద్యసాగర్‌రావు, కార్యదర్శి కె. వి. సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కె. రాములు, కోశాధికారి సిహెచ్. లింగం.

ఎల్కారం— అధ్యక్షుడు (శ్రీ ఎ. రామాచారి, ఉపాధ్యక్షులు యం. డి. భాజాయిం నుద్దిన్, కార్యదర్శి ఎ. మల్లయ్య, సహాయ కార్యదర్శి నర్సింహారెడ్డి, కోశాధికారి కె. వీరభద్రయ్య.

మల్లారం— అధ్యక్షుడు (శ్రీ యస్. అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు వై. యిల్లారెడ్డి, సహాయ కార్యదర్శి సిహెచ్. కొమరయ్య, కోశాధికారి ఆర్. భూపతిరెడ్డి.

పలేపల్లి— అధ్యక్షుడు (శ్రీరుకార్‌రావు, ఉపాధ్యక్షులు సి. కె. నర్సయ్య, కార్యదర్శి కె. నర్సయ్య, సహాయ కార్యదర్శి కె. యాదగిరి, కోశాధికారి ఎ. కృష్ణమూర్తి.

(స్వ. వి.)

ముఖ్యమంత్రి వరదసహాయనిధికి అన్నపూర్ణ, రామకృష్ణ స్టుడియోల విరాళాలు

హైదరాబాదు, డిసెంబరు 22: తుపాను, వరద బాధితుల సహాయార్థం అన్నపూర్ణా స్టుడియోస్ తరపున (శ్రీ అక్కినేని నాగేశ్వరరావు రు. 5000 లు, రామకృష్ణ సినీ స్టుడియోస్ తరపున (శ్రీ ఎన్. టి. రామారావు కుమారుడు జయకృష్ణ రు. 5000 లు బుధవారం ముఖ్యమంత్రికి సమర్పించారు.

అన్నపూర్ణ పల్వరైజింగు మిల్లు, అన్నపూర్ణ ఫ్లోర్‌మిల్లు (ఏలూరు) తరపున (శ్రీ కొడారి వెంకటేశ్వరరావు రు. 5000 లు ముఖ్యమంత్రికి అందజేశారు.

న్యూయార్క్ కాటన్ మార్కెట్

న్యూయార్క్, డిసెంబరు 21:

కాటన్ ఫ్యూచర్స్— మార్చి	76.50
క్లోజింగ్ "	75.39

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :—

రాజా—శాంతి కమల్ శోభన్, అలంకార్, శృంగార తిలక— వెంకటేశ్, రీగల్ చిత్రాశ్రీ, పంచతి మరోచరిత్ర—బసంత్. రాజేశ్వర్, (ప్రేమతీలలు— దీపక్ (ప్రచండపీరుడు— మీరా, అంజలి రేపటి గెలవాడ—(ప్రభాత్, జగన్నాథ్, టూ పడమర— సంగం, పెరెక్, భక్తదాసులు— సదర్న్ 35 మొదటాడు —జగత్ చదువు సంస్కారం— శారద, అమెరికా అమ్మాయి— సదర్న్ 70 పారదైజ్, రామరాజ్యంలో రక్తపాశం— విజయలక్ష్మి, అన్నదమ్ముల అనుబంధం— లవర్, దేశం నాది కాదు ఆకలిది—స్వామి. అల్లుడొచ్చాడు— అప్పర, అంతులేని కథ—కల్పన, కీలానికిక్ష — సత్య. భక్త నృసింహ—బాలజి

హిందీ:— మా—రాధ: న్ 35 శాంతి అల్కా,టిపోలి,స్కైలైన్ సంజల్ —అశోక్, (ప్రశాంత్, జాతిసోట్— పాలెస్ చిత్‌చోర్— సంగీత్,అశా. రంగీలా తన్—అత, మినర్వా కైసంతోషిమా—(క్రిష్, జడలా — సాగర్ జానీ మేరానామ్:— రజత్‌మహల్, మేరాగాన్ మేరాదేశ్— (శీకాంత్. ఖిలీ— నవ్‌రంగ్ మహాహార్— యాకుత్‌మహల్. నోబుల్ తో అంతానే—విక్రాంతి, వసోహార్, బైరాగ్— లాయల్, హేరాఫేరి—బ్రహ్మ, అస్‌లీతి —దిల్‌షాద్, షోలే—రామకృష్ణ 70, ఏక్‌సే బఢ్‌కర్ ఏక్—(ప్రకాశ్ లమార్‌గిరీ—సుధ.

ఇంగ్లీషు :— ఎస్‌టర్ ది (డాగన్— (శ్రీనివాస35, 11హాల్ హౌస్—(క్రిస్లాండ్ ఆ ఇన్ కమాండ్‌మెంట్స్— పాజా, సంటర్ నేవుల స్పై—లైట్‌హౌస్. ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్—లిబర్టీ, రిల్లీ టూ హాట్స్— నటరాజ.

ఉదయం సినిమాలు

తెలుగు :—

సంధ్రజిత్—మీరా, (బహ్మచారి— సంగం, సత్యకాలపు సత్యయ్య—సుదర్శన్ 35, చిరంజీవులు— రాజేశ్వర్, (ప్రచండ పిరుయ—సుదర్శన్—70, గుండమ్మ కథ— శాంతి, ఇద్దరు మొనగాళ్ళు—సాగర్, అనాథ రక్షకులు—(ప్రభాత్, సూపరి మొనగాళ్ళు —వెంకటేశ్, అడవిదొంగలు—దీపక్, గాంధి పుట్టిన దేశం—కల్పన, ఆత్మబలం—రజత్ మహల్, కంచుకోట—కమల్, వాగులు చవితి —బాలాజి, తులభారం—విజయలక్ష్మి, డబ్బుకు లోకం దాసోహం—అప్పర, కత్తుల కిత్తయ్య—మినర్వా, సిపాయి చిన్నయ్య— అంజలి, ఆత్మబంధువు—శోభన, దేశమంటే మనుషులోయ్—అలంకార్, పసివాని పగ— కోయిల్, ఆడవాళ్ళు అవసరాలు—(ప్రకాష్,

హిందీ :—

జాల—స్కైలైన్. పాకెట్‌మార్— అశోక్, ప్యార్‌కరిస్తా—అజంత. మహరుస్తమ్—పాలెస్, బాంబ్ బాబా—దిల్‌షాద్, (ప్రేమ్ పూజా—జగత్, రిస్ కిదావా— (ప్రశాంత్. రాజ్‌కుమార్—నవ్‌జత్, ఆజాకి తాజా ఖబర్—నవ్‌రంగ్, యూకేమ్— నటరాజ, ఆజాదిదావ్—విక్రాంతి, దాగ్ కి బాత్—రాయల్. సాధన—(క్రిష్ణ,అమానత్— శ్రీనివాస—35.

ఇంగ్లీషు :—

ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్—రంగ్. (టిపిటి ఈజిప్షియన్ స్పైస్. —జత,

జనాభా అదుపునకు స్త్రీలకు ఉద్యోగావకాశాల పెంపు

న్యూఢిల్లీ, డిసెంబరు 22: జాతీయ జనాభా విధానానికి సంబంధించిన తదనంతర చర్చలలో ఒక భాగంగా మహిళలకు ఉద్యోగావకాశాలను పెంచడంపట్ల (ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని కుటుంబ సంక్షేమ నియంత్రణ అధికారులు (ప్రైవేటు జాతీయ సంఘసభ్యులు సూచించారు. ఉద్యోగాలు చేసే స్త్రీలు ఎక్కువమంది పిల్లల్ని కని పెంచేటప్పుడు, శక్తి ఉండవు కాబట్టి మహిళలకు ఉద్యోగావకాశాలను పెంచడం అవసరమని వారు తెల్పారు.

కొన్నిరాష్ట్ర (ప్రభుత్వాలు ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి కొన్ని సౌకర్యాలను రద్దు చేస్తున్నాయని, ఇదిఎక్కువమందిపిల్లలు ఉన్నందుకు వారినిశిక్షిస్తున్నట్లుకనిపిస్తున్నదనిసభ్యులు కొందరువిమర్శించారు. పరిమితకుటుంబ సిద్ధాంతాన్ని (ప్రచారంలోకితేవాలన్నఉబలాటంతో (ప్రభుత్వాలు సిబ్బందికున్న హక్కులను తొలగించకూడదని, అపకీర్తులను కలిగించడం శిక్షగా మారకూడదని వారు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖల మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ సంఘానికి (ప్రారంభోత్సవం చేస్తూ (ప్రజల పరిమితమైన సిద్ధాంతాన్ని ఆమోదించేటట్లు చూడటంలో (ప్రజలను పరిపక్వతచేయడం, బలవంతపెట్టడం (ప్రభుత్వానికి ఇష్టంలేదని పునరుద్ఘాటించారు.

(ప్రజలలో కుటుంబనియంత్రణ (ప్రచారం సాగిస్తున్నప్పుడు కొంతమంది చిన్న అధికారులే అత్యాచారాలు సాగించినట్టు తమదృష్టికి వచ్చిందని ఆయన తెల్పారు. ఈ విషయాలను తెలియజేస్తూ ఒక పత్రికా (ప్రకటన వెలువడింది.

మరాడు జాతీయ కార్మిక సంఘాలు ఐ.ఎన్.టి.యు.సి., ఎ.ఐ.టి.యు.సి., హింద్ మజ్దూర్‌సభ నాయకులు, (ప్రభుత్వ, (ప్రైవేటు రంగాలలోని యజమానుల సంస్థల (ప్రతినిధి, పలువురు (ప్రముఖ కార్మిక నాయకుల జాతీయ జనాభా విధానాన్ని విజయవంతంగా అమలుపరచడంలో (ప్రభుత్వానికి సరిసమాన రంగంలోని కార్మికుల పూర్తి సహకారం ఉంటుందని సమావేశంలో మాట్లాడుతూ హామీనిచ్చారు.

కార్మిక సంక్షేమ కార్యక్రమాల పాలనను కుటుంబ నియంత్రణోద్యమంతో చేర్చాలని కుటుంబనియంత్రణ పథకాలు పెట్టడంవలన మేలు కలుగుతుందో శ్రద్ధ, ధృఢ్య సాధనాలతో వివరించాలని చర్చలో సభ్యులు సూచించారు.

స్టెరిలైజేషన్లు దాంపత్య జీవనానికి ఎటువంటి కీడు జరగదని కార్మికులకు తెలియజెప్పడానికి కృషిజరగాలని, ఇతర వర్గాలకు కూడా (ప్రోత్సాహం అవ్వాలని వారుసూచించారు.

జనవరి 18 19 తేదీలలో రాష్ట్రవ్యవసాయ కార్మికసభ

(స్వకీయ విలేఖరి)

కొత్తగూడెం, డిసెంబరు 22: జనవరి 18, 19 తేదీలలో ఖమ్మం తాలూకా నేలకొండపల్లి (గామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పదమూడవ మహాసభ నిర్వహించుటకు ఖరారు చేయబడింది.

ఈ సందర్భంగా గుమస్తాల సంఘ భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో (శ్రీ రావెళ్ళ సత్యనారాయణ అధ్యక్షులుగా (శ్రీ వనం నర్సింగరావు కార్యదర్శిగా నారియ (శ్రీ బాదం నారాయణ కోశాధికారిగా వివిధ తాలూకాలకు (ప్రాతినిధ్యం గల 35 మందితో ఒక ఆహ్వాన సంఘం కూడా ఏర్పాటయింది.

వివిధ తాలూకాల నుండి దాదాపు 150 మంది (ప్రతినిధులు సమావేశానికి వచ్చారు. నేలకొండపల్లి (గామంలో ఆహ్వాన సంఘ కార్యాలయము తెరుచుటకు సమావేశం నిర్ణయించింది. జనవరి 17 వ తేదీన ఖమ్మం జిల్లా 8వ మహాసభ అదే (గామంలో జరుగుతుంది.

మాసవహక్కుల దినోత్సవం

నల్గొండ (శ్రీ రామచంద్ర అర్బన్ సైన్సు కళాశాలలో రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం జరుపబడింది. కళాశాల ప్రిన్సిపాల్ (శ్రీ టి. వి. వి. రమణారావు అధ్యక్షత వహించారు. ఉపన్యాసం (శ్రీ వి. రాజారావు (ప్రసంగించారు.

320 వర్ణాంతర వివాహాలు

భద్రాచలం, డిసెంబరు 22: జవహర్ గాంధి కొత్తగూడెం పట్టణములో 25 వ తేదీన 320 కులాంతర, మతాంతర, విధవ వివాహాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు (శ్రీ జలగం (ప్రసాదరావు వెల్లడించారు.

జవహర్‌నగర్ లో సంబంధించి ఇక్కడి స్థానిక సంస్థలు పూర్తి జరుగుతాయి. దుర్గాలు గెస్ట్ హౌస్‌నుండి స్టేడియంవరకు గల 3 కిలోమీటర్ల రోడ్డును, వ్యాయామశాలను అలంకరిస్తున్నారు.

డాక్టరు గారూ! ఆపరేషన్ అయిన తర్వాత కూడా మామూలుగా పనిపాటు చెయ్యగలుగుతానా నేను?



ఆ! వేసెక్టమీ ఆపరేషన్ చాలా సులభమైన ఆపరేషన్. దాంపత్య సుఖానికీ, మగతనానికీ ఏమీ లోటుండదు. మీరే మాత్రం దిగజారిపోరు.

మీలో చాలా మంది, ఆపరేషన్ అనే పేరు వినే సరికల్లా అనవసరంగా భయపడిపోతారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గురించి భయపడిపోవలసిన పనేం లేదు. ఇది ఎంతో సులభమైనది, సురక్షితమైనది.

వేసెక్టమీ...
ఇది పిల్లలు పుట్టకుండా ఊడేందుకు మగవాళ్ళు చేయించుకునే ఆపరేషన్. ఆపరేషన్ అవగానే ఆలా మామూలుగా నడిచి ఇంటికి వెళ్ళిపోవచ్చు. మీ ఆరోగ్య



ఇండోనీషియా క్రూడాయిల్ రేటు 5 శాతం హెచ్చింపు

జకార్తా, డిసెంబరు 22 : ఎగుమతిచేసే క్రూడాయిల్ రేటు వచ్చే జనవరి నుంచి కనీసం 5 శాతం పెంచాలని నిశ్చయించినట్లు గనులశాఖ ప్రతినిధి శ్రీ హర్జోకో 20 వ తేదీన విలేకరులకు వెల్లడించారు. ప్రస్తుతం ఇండోనీషియా ఎగుమతి చేస్తూన్న క్రూడాయిలికు బారెలు 1 కి 10 నుంచి 13 డాలర్ల వరకు ఐదు రకాల రేటును వసూలు చేస్తున్నది.

1977 లో ఈ ధరల హెచ్చింపు మూలంగా కనీసం 100 కోట్ల డాలర్లు మేరకు రాబడి పెరగవచ్చునని భావించబడు బడుతున్నది. 1976—77 బడ్జెట్‌లో చమురు నుంచి రాబడి 60 శాతం ఉన్నట్లు పేర్కొనబడింది. వచ్చే ఏడాదికి కూడా ఈ నిష్పత్తి ఇలాగే వుంటుంది.



సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ వారావికి రెండుసార్లు ప్రయాణించే ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల ప్రవేశపెట్టిన కొత్త పాంట్రీ కారు దృశ్యాలు. కుడివైపున వున్నది అత్యాధునిక పద్ధతిన వంట అర. ఎడమ వైపుది తినుబండారాలను అమ్మే విభాగం.

ఆర్.టి.సి. డ్రయివరు చాకచక్యంతో ప్రమాదం నివారణ

హైదరాబాదు, డిసెంబరు 22: రోడ్డు రవాణా సంస్థ బస్సు డ్రయివరు చాకచక్యం వలన ఒక పెద్ద ప్రమాదం నివారించబడిన ఉదంతాన్ని ఆ బస్సులో ప్రయాణించిన శ్రీ ఎన్. నాగేశ్వరరావు తెలియజేశారు.

రేపల్లె నుంచి 11వ తేదీ రాత్రి బయలుదేరిన బస్సు సుమారు 10—16 వి.ఎక్కు లెవెల్ క్రాసింగు దాటవలసి వచ్చింది. సరిగా అదే సమయంలో రైలు వేగంగా వస్తున్న శబ్దాన్ని డ్రయివర్ విన్నాడు. అకస్మాత్తుగా బ్రేకులు వేసి పట్టాలకు కొద్ది అంగుళాల దూరంలో బస్సును నిలిపివేశాడు. బస్సులో ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ప్రాంతీయ డిప్యూటీ ఇంజనీర్ శ్రీ పి. నరసింహారెడ్డి సహా 45 మంది ప్రయాణికులు ఉన్నారు. వారంతా డ్రయివర్ మెళకువ నేర్పును మెచ్చుకొని తమ అభినందించారు ఆ బస్సు నెం. ఎ. పి. టి. డి.—7140.

మంత్రి పర్యటన

హైదరాబాదు, డిసెంబరు 22: ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు 27న హైదరాబాదునుండి బయలుదేరి విశాఖపట్నం వెళ్లారు. అక్కడ కెమికల్ ఇంజనీరింగ్ భారతీయ సంస్థ 29వ వార్షిక సర్వసభ సమావేశానికి, ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమీ ప్రాంతీయ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. మరునటి రోజు మధ్యాహ్నం పోర్టు రుకో విసి. 171012 నాకటి లేఔంగ్ ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సాయంత్రం బజబంగ వలనల్ ఎస్. ఎ. పి. ఒ. ఆర్. వారి గ్రామ దత్తతకు శంకుస్థాపన చేస్తారు. పారిశ్రామిక గృహనిర్మాణ కాలనీకి ప్రారంభోత్సవం చేస్తారు. ఆ తరువాత శ్రీరాంనగర్‌లో డిగ్రీ కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తారు. 29న రాజధానికి తిరిగి వస్తారు.

స్వారంకోసంకులం పేరు వినియోగం

మంత్రి అంజయ్య నిరసన

హైదరాబాదు, డిసెంబరు 22: వెనుకబడిన వర్గాల వ్యవహారాలలో అనవసరంగా తమ పేరును కొందరు వాడుకొవన్నిన రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య విరసించారు. తమకు కుల వ్యవస్థలో నమ్మకం లేదని ఆయన స్పష్టం చేశారు. తాము వెనుకబడిన కులంలో జన్మించలేదని, వెనుకబడిన జిలానికి చెందిన వారెవరిని వివాహం చేసుకోలేదని, వెనుకబడిన కులాల వారెవరూ తమ బంధువులు కూడ లేరని అంజయ్య తెలియజేశారు. ప్రభుత్వం గాని, ప్రయితర సంస్థగాని కల్పించే ప్రయోజనాన్ని తామ్రుగాని, తమ కుటుంబ సభ్యులు గాని వినియోగించుకోలేదని ఆయన స్పష్టం చేశారు. దళితవర్గాలకు, బలహీనవర్గాలకు సేవ చేయడమే తమ విధిగా మొట్టమొదటి నుంచి భావిస్తూ వచ్చామని, భవిష్యత్తులో కూడా కాంగ్రెస్‌పార్టీ మార్గదర్శకత్వంలోనూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలోనూ వారికి సేవ చేయగలమని ఆయన తెలిపారు.

వివాహాలలో కట్నాలు తీసుకునే పద్ధతి పట్లకూడా శ్రీ అంజయ్య నిరసన వ్యక్తం చేశారు. ఇంకా ఈ దురాచారం అమలులోవున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని, అట్టి వివాహాలకు తాము హాజరు కాబోమని ఆయన అన్నారు.

వివిధ ఋణ పథకాలకు హైదరాబాదు జిల్లా సహకార బాంకు ముందంజ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 22: హైదరాబాదు జిల్లా సహకార కేంద్ర బాంకు వివిధ పథకాల క్రింద రు. 400.36 లక్షల రుణం మంజూరు చేసినట్లు వర్సన్ ఇన్‌చార్జి శ్రీ సి. నరసింహారెడ్డి వెల్లడించారు.

స్థానిక ప్రెస్ క్లబ్బులో విశాల హైదరాబాదు పత్రికా సిబ్బంది సహకార సంఘంసభ్యులకు రుణాలు పంచిపెడుతూ ఆయన ఇలా అన్నారు: 'జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి వాణిజ్య బాంకు లన్నీ కలసి ఎంత మొత్తాన్ని సేకరించాయో, అంత మొత్తాన్ని ఈ బాంకు ఒక్కటే రైతులకు రుణంగా మంజూరు చేస్తున్నది. 1978—79 అంతానికి మంజూరు చేసే రుణాల మొత్తం రు. 3 కోట్లు. ఖరీఫ్‌తరుణంలో రు. 94.72 లక్షలు ఈ బాంకు పంపిణీ చేసింది.

'ప్రభుత్వోద్యోగులకు, తదితర సంస్థలలో పనిచేసే సిబ్బందికి రాష్ట్రవ్యాప్తంగా రుణాలు మంజూరు చెయ్యడంలో శ్రద్ధ చూపించే బాంకు ఇదొక్కటే. ఇంతవరకు ఈ బాంకు రు. 150 లక్షలు ఈవిధంగా పంచిపెట్టింది.

'1976లో వివిధ పథకాల క్రింద ఈ బాంకు మంజూరు చేసిన మొత్తం రు. 400.36 లక్షలు. ఇందులో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద రైతులకు రు. 20 లక్షలు మంజూరు చెయ్యడం జరిగింది.' అంటూ ఈ జిల్లాలో యూరాం, వెన్నచేడు, పెద్దముల్, మెడ్‌చల్, మొహమదాబాదు, మలక్‌చెర్ల, మోమిన్‌పేటలలో ఈ బాంకు చేస్తున్న కృషిని వివరించారు.

బాంకు కార్యాదర్శి శ్రీ రామకృష్ణారెడ్డి, పత్రికా సిబ్బంది సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ బి. నాగేశ్వరరావు ప్రసంగించారు. శ్రీ ఆల్‌ఫ్రెడ్ వందన సమర్పణ చేశారు.

జర్నలిస్టులకు తాత్కాలిక సహాయం త్వరలో నిర్ణయం

లఖీంపుర్—ఖేరి, డిశంబరు 22: వర్కింగ్ జర్నలిస్టుల తాత్కాలిక సహాయం విషయంలో వేతనమండలి చేసిన సిఫారసు ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం జరుగవచ్చునని కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ బలగోవిందవర్మ సోమవారం వాడిక్కడ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులసంఘం ప్రాంతీయ సమావేశంలో మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం సానుభూతితో వున్నదని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సమాజంపట్ల, దేశంపట్ల తమ నిగల బాధ్యతను జర్నలిస్టులుకూడ గుర్తించగలరని ప్రభుత్వం ఆశిస్తోందని ఆయన చెప్పారు.

దోపిడికి తావులేని సమాజాన్ని సృష్టించడానికి ఉద్దేశించబడిన 25 అంశాల కార్యక్రమాన్ని సమర్థంగా అమలుపరచడానికి కావలసిన వాతావరణాన్ని ఏర్పరచవలసిందిగా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.

అనంతపురం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు

అనంతపురం, డిసెంబరు 21: స్థానిక జిల్లా కాంగ్రెస్ భవనంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన మూడు కులాంతర వివాహాలు జరిగాయి.

యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీయుతులు ఎ. జి. శ్రీనివాస రెడ్డి, ఎన్. రామచంద్రారెడ్డి, గొట్టిపాటి శ్యామ్ ప్రసాద్, గురుమూర్తి, సుబ్బయ్యనాయుడు, జి. డి. ప్రసాద్, జి. సాయిప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, సూర్యనారాయణ, నూరుద్దీన్, భాస్కర రెడ్డి పురప్రముఖులు శ్రీయుతులు సుబ్బయ్య, మారెప్ప, చెన్నప్ప, ఎన్. శివశంకర్, ఎం. వి. రంగారెడ్డి, టి. సి. కొండారెడ్డి, పి. లక్ష్మప్ప, నారాయణమూర్తి, సుబ్బరాయుడు మొదలైన వారు ఈ వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి వందన సమర్పణ చేశారు.

"ఆంధ్రప్రదేశ్ సందర్శన": బాలల అకాడమీ పథకం

హైదరాబాదు, డిశంబరు 22: ఉన్నత పాఠశాల విద్యార్థులలో భావ సమైక్యతసాధించేందుకు ''ఆంధ్రప్రదేశ్ సందర్శనము'' అనే పథకం ఒకదానిని రాష్ట్ర బాలల అకాడమీ చేపట్టదలచింది. విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మంగళవారం ఈ విషయం తెలియచేశారు.

ఇందులో 12—15 సంవత్సరాల మధ్య యున్న గలిగిన 44 మంది విద్యార్థులు పాల్గొంటారు. వీరిని రాష్ట్రంలోమాడ దగిన పలు చోట్లకు తీసుకు వెడతారు. ఏప్రిల్‌లో వీరి పర్యటన ప్రారంభమై 25 రోజులు సాగుతుంది. ఈ పర్యటనపై ''మేము చూసిన ఆంధ్రప్రదేశ్'' అనే 16 ఎం. ఎం. డాక్యుమెంటరీ తీసి, రాష్ట్రంలో అభివృద్ధికి గల అవకాశాలు, జరుగుతున్న అభివృద్ధి గురించి చూడనివారు తెలుసుకునేందుకు వీలుగా ప్రదర్శిస్తారు. ఈ పర్యటనలో పాల్గొన్న విద్యార్థుల అనుభవాలను ''మేము చూసిన ఆంధ్రప్రదేశ్''అనే పేర పుస్తక రూపంలో ప్రచురిస్తారు మాడానని ఆయన వివరించారు.

ఈ పర్యటనకు విద్యార్థులను ఎన్నిక చేసే పద్ధతి ఇది: జిల్లా స్థాయిలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జనవరి 30న మధ్యాహ్నం 2 సాయంత్రం 5 గంటల మధ్య నిర్వహిస్తారు. ఈ పరీక్ష రెండు భాగాలుగా ఉంటుంది. ''ఒకటి నాకు తెలిసిన ఆంధ్రప్రదేశ్'' అనే విషయంపై వ్యాసం. రెండవ భాగంలో 'అవును' 'కాదు' అని సమాధానం రాయాల్సిన ప్రశ్నలు 25, ఆలోచనచేసి రాయదగిన ప్రశ్నలు 75 ఉంటాయి. వీటిలో ''మల్టిపుల్ చాయిస్''కు అవకాశం కల్పిస్తారు. జిల్లాకు ఇద్దరు వంతున ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులను ఎన్నిక చేసి ఈ పర్యటనకు తీసుకుంటారు. వీరిలో ఒకడు పట్టణ ప్రాంతానికి, రెండవవాడు గ్రామీణ ప్రాంతానికి చెందిన వాడై ఉంటారు అని శ్రీ కృష్ణారావు చెప్పారు. ఎన్నికైన విద్యార్థుల జాబితా ఫిబ్రవరి 28న ప్రచురిస్తారు.

అంతర్జాతీయ చిత్రోత్సవానికి 64 చలనచిత్రాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : జనవరి 3వ తేదీన ఇక్కడ ప్రారంభించనున్న ఆరవ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మయూర బహుమతికోసం 24 దేశాల నుంచి 64 చిత్రాలు వస్తున్నాయి.

పోటీలో పాల్గొనబోయే వాటిలో మొరాకో నుంచి జెన్‌బార్కాతీసిన దేర్‌విల్‌బి నోఆయిల్ వార్, తూర్పు జర్మనీ నుంచి హోర్స్ట్ సీమన్ తీసిన బాతో వెన్ డేస్—డేస్ ఆఫ్ ఎ లైఫ్ మేవైట్ నుంచి ఖాలిద్ సిద్దిక్ తీసిన ది వెడ్డింగ్ జీన్ అమెరికా నుంచి పైలైంట్ ముపీ మెల్‌బ్రూక్) బ్రిటన్ నుంచి 'ది మాన్ హు ఫిల్ టు ఎర్త్' (నికొలాస్ రోయోగ్) వంటి ఉత్తమ చిత్రాలు ఉన్నాయి.

ఈ 64 చిత్రాల నుంచి ఒక సంఘం పోటీకి 24 చిత్రాలను ఎంపిక చేస్తుంది.

చలనచిత్రోత్సవం వివరాలను చలనచిత్ర అర్థిక సహాయ సంస్థ అధ్యక్షులు శ్రీ జగదీశ్ ప్రకాశ్, కేంద్ర సమాచార ప్రసారశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ.కె.వర్మ ఒ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

24 నుంచి జగ్గయ్యపేటలో అంతర్ జిల్లా బాడ్మింటన్ పోటీలు

విజయవాడ, డిశంబరు 22: అంతర్ జిల్లా బాల్ బాడ్మింటన్ పోటీలు యీ నెల 24నుంచి 26 వరకు జగ్గయ్యపేటలో జరుగుతాయి. జాతీయ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టును యీ పోటీల సమయంలో ఎంపికచేస్తారు.

శ్రీ జె. బి. రాజారావు అధ్యక్షుడిగా శ్రీ ఉదయభాను కార్యదర్శిగా నిర్వాహక సంఘం ఏర్పాటైయింది. విజయవాడ సబ్ కలెక్టర్ శ్రీ టి. కె. దివాన్ పోటీలను ప్రారంభిస్తారు.

విజయవాడలో జూనియర్ బాల్ బాడ్మింటన్ పోటీలు

జూనియర్ బాల్ బాడ్మింటన్ పోటీలను జనవరి 11 నుంచి 14 వరకు విజయవాడ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. రావు ప్రధాన పోషకుడిగా శ్రీయుతులు ఎం. పి. మహాపాత్రా, ఎన్. వీరనారాయణరెడ్డి, ఎ.వి. ఎస్. రెడ్డి, డి.వి.ఎల్. ఎస్. మూర్తి, కె. పూర్ణానందం, ఎ. రామమోహన్‌రావులు పోషకులుగా శ్రీ ఎ. బాలకృష్ణ అధ్యక్షుడిగా శ్రీ కె. విశ్వనాథశర్మ ప్రధాన కార్యదర్శిగా నిర్వాహక సంఘం ఏర్పాటు అయింది.

సర్వాధికారి కుటుంబానికి రు. 1,500 విరాళం

న్యూఢిల్లీ, డిసెంబరు 21: ఇంగ్లాండులో ఇక్కడ మొదటి క్రికెట్ టెస్ట్‌లో ఆడుతున్న భారత క్రికెట్ జట్టు, బొంబాయిలో ఆదివారంనాడు మృతిచెందిన క్రికెట్ వ్యాఖ్యాత శ్రీ బెర్రి సర్వాధికారి కుటుంబానికి రు. 1500 లు ఇవ్వడానికి నిర్ణయించింది. అన్ని దేశాలలోని క్రికెట్ క్రీడాకారులు ముఖ్యంగా మనదేశం తరపున టెస్ట్ పోటీలలో పాల్గొన్న ఆటగాళ్లు, విషాద పరిస్థితులలో మృతిచెందిన శ్రీ సర్వాధికారి స్మృతి పట్ల మిగుల వ్యథచెందుతున్నారని భారత జట్టు మేనేజరు శ్రీ పోలీ ఉమ్రిగర్ చెప్పారు.

ఆగ్నేయ రైల్వే

కొన్ని రైళ్లలో అలారం చెయిన్ పరికరము తొలగింపు

పై విషయమునకు సంబంధించి లోగడ జారీచేసిన ప్రకటనను రద్దుచేస్తూ, ఈ క్రింద పేర్కొన్న రైళ్లలో ఈ రైల్వే మండలమునందు, ఆయారైళ్ల కెదురుగా తెరిచిన పెట్టెలతో స్లీపర్‌బోగీలు, ఆర్ ఎం. ఎస్.—కం—పాసెంజర్‌బోగీలు మరియు ఆపరేట్ తీసుకొనివెళ్లుటకు వీలుగా సంగా/పూర్తిగా ఉపయోగించే సాధారణ బోగీలలోతప్ప మిగతా బోగీలయందు 1977 జనవరి నెలనుండి అలారంచెయిన్ ఆపరేటన్ తొలగించుట కొనసాగించబడుతుంది.

రైలు నెంబరు — రైలు పేరు	సెక్షన్
201—అప్/202—డౌన్ పూరీ—పూరి పాసెంజరు	పూరీ—భద్రక్ మధ్య
321—అప్/322 డౌన్ టాటానగర్—బాగపూర్ పాసెంజరు	టాటానగర్—బాగపూర్ మధ్య
327—అప్/328—డౌన్ చక్రధర్‌పూర్—బాగపూర్ పాసెంజరు	చక్రధర్‌పూర్—జరుగుబాగాడుమధ్య
84—అప్/83— డౌన్ బిలాస్‌పూర్—ఇండోర్ పాసెంజరు	మరియుదుర్గ్—బాగపూర్‌మధ్య
355 అప్/356 డౌన్ జర్సుగూడా—గోండియా పాసెంజరు	బిలాస్‌పూర్—ఇట్టే మధ్య.
313—అప్/314—డౌన్ పూరీ—గోమెహ పాసెంజర్	జర్సుగుండా—గోండియా మధ్య.
229—అప్/230- డౌన్ వాల్తేరు—టుర్స్ పాసెంజరు	పూరీ—గోమెహో మధ్య
1 టిని—అప్/2 టిని డౌన్ టాటానగర్— బదంపహార్ పాసెంజరు	వాల్తేరు—తాయుర్గా మధ్య
	టాటానగర్—బదంపహార్ మధ్య

చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంట్

ఇది మీకు తెలుసా?

విశ్వవిద్యాలయం/కళాశాల/పాఠశాల అధ్యాపకులుగా ఉండి, లేదా ఈ క్రిందివాటిద్వారా అదనపు ఆదాయం పొందుతున్నవారు ఆ ఆదాయాన్ని మీ రిటర్నులో పూర్తిగా ప్రకటించాలి.

★ ప్రయివేట్ ట్యూషన్‌లు ★ పుస్తకాల రాయల్టీ
★ ఇన్‌విజిలేషన్ ★ పేపర్ సెట్టింగ్
★ పరీక్ష సమాధాన పత్రాలను విలువ కట్టడం
★ గౌరవ వేతనం



ఇలా ప్రకటించకపోతే, ఆదాయాన్ని గుప్తంగా ఉంచిన ట్టవుతుంది. శిక్ష, జరిమానా పడవచ్చు.

జారీ చేసినవారు:
డైరెక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్
(పబ్లిక్షేషన్స్ & పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్
న్యూఢిల్లీ —110001.

davp 76 / 654

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజినీరువారి కార్యాలయము, ఐ. & పి.డి. సర్కిల్, అనంతపూరు

టెండరు నోటీసు నెం. 5508M తేది 16-12-76

ది సూపరింటెండింగు ఇంజినీరు ఐ.&పి.డి. ఇరిగేషన్ సర్కిల్, అనంతపూరువారిచే ఈ క్రింద సుదహరించిన పనులకుగాను, రిజిస్టర్డు కంట్రాక్టుదారులనుండి టెండర్లు తేది 7—1—77 సాయంత్రము 3—00 గంటల వరకు కోరబడుచున్నవి. సదరు టెండర్లను అదేరోజు సా. 3—30 గంటలకు ది సూపరింటెండింగు ఇంజినీరువారిచే హాజరయిన టెండరుదారులు సమక్షమునగాని లేక వారిచే అనుమతించిన ఏజెంట్ల సమక్షమునగాని తెరువబడును.

స.నెం.	పని పేరు	టెండరు పెట్టునప్పుడు కట్టవలసిన ధరావతు సొమ్ము 1½% వంతున	అగ్రిమెంటు ప్రామిసరీ నోటు సమయమున అదనపు సెక్యూరిటి 1% వంతునబ్యాంకు గ్యారంటీరూపములో	పనిపూర్తి చేయుకాలము	కాంట్రాక్టు ఫారం	తరగతి	టెండరు పెడ్యూల్ కొరకు దరఖాస్తులు తీసికొను ఆఖరుతేదీ	ఆఫీసు పని చేయుకాలం నందు టెండరు పెడ్యూలు ఇచ్చు సమయము
1	2	3	4	5	6	7	8	9
1.	కర్నూలుజిల్లా, పత్తికొండ తాలూకా, వెంగళాయలదొడ్డి గ్రామం సమీపంలో చెన్నంపల్లి వంకకు అడ్డముగా క్రొత్తచెరువు నిర్మించుట	29000 రు. ఇరవై తొమ్మిది వేలు మాత్రము	19000 రు.పంతొమ్మిది వేల రూపాయలు మాత్రము.	21నెలలు	ఎల్.ఎస్	1వతరగతి	28.12.76	30.12.76 నుండి 8.1.77

1. టెండరు పెడ్యూలు కొరకు పంపు దరఖాస్తుతోపాటు పైన తెలిపిన క్లాసుకు రిజిస్టర్డు అయిన రుజువులను జతపరచి పంపవలెను.
2. టెండరు పెడ్యూలు కొరకు ప్రతి దరఖాస్తుతోపాటు రెండు వేరువేరు చాలాములు క్రింద తెలిపిన విధముగా జతపరచవలెను.
2. (A) Challans for Rs. 60/. (Rupees sixty only) to the Head of Account "882 cash remittances and adjustments between officer rendering account to same A. G. P. W. D. III O. R. to the credit of Executive Engineer, I. & P. D.; M. I. W. Division, Nandyal
(B) Challans for Rs. 2.60 (Rupees two and paise sixty only) to the head of account "040 General Sales Tax "towards sales tax-"
3. ఏ కారణము తెలుపక ఏ టెండరునైనను ఆమోదించుటకు గాని లేక తిరస్కరించుటకు ది సూపరింటెండింగు ఇంజినీరు పూర్తి హక్కు గలిగి యున్నారు.
4. టెండరు పెడ్యూలు జరీదును యిట్టి పరిస్థితిలో తిరిగి ఇవ్వబడదు.
5. టెండరు పెడ్యూలు స్వయముగాగాని లేక వారిచే నియమింపబడిన ఏజెంట్ల ద్వారా ఈ కార్యాలయమునందు పొందవచ్చును.
6. టెండరు పెడ్యూలు పోస్టు ద్వారా పంపబడవు.

(సం.) ఏ. ఎం. కె. లోతి
సూపరింటెండింగు ఇంజినీరు,
ఇరిగేషన్ సర్కిల్, అనంతపూరు

everest/702/JY-3

'జ్యోతి' ఆయిల్ ఇమ్మర్స్‌డ్ స్టార్టర్

దుమ్ము, ధూళి, తేమ, చెదలు, పురుగులు మొదలైనవి ఉన్న స్థితిగతుల్లో కూడా కచ్చితమైన పనితనం కోసం.



ఒకసారి ఈ స్టార్టర్ అమరుస్తే రిపేర్లు, మరోటి అమర్చే అవసరంలేదు.

జ్యోతి లిమిటెడ్, బరోడా
హైడ్రాలిక్స్ ఎలక్ట్రికల్స్ పవర్‌ఎలక్ట్రానిక్స్

మార్కెట్‌చేయువారు:
జ్యోతి మార్కెటింగ్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్
బాంబే షావింగ్ సెంటర్, ఆర్.సి. దత్ రోడ్, బరోడా 390 005
ఫోన్: 63886 గ్రామ్స్: JYOTIAGENT టెలెక్స్: Jayoee BRD-218

బ్రాంచి: టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదుట, 69-పి, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు-500003 ఫోన్: 74605

కేలి—క్లాత్

ప్రత్యేక సంక్రాంతి డిస్కౌంట్ 5% నుంచి 20% వరకు!

చీరలు, పంచలు, డ్రెస్ మెటీరియల్‌లు, షర్టింగ్‌లు, రుమ్మాళ్ళు, స్కార్ఫ్‌లు, తువ్వాళ్ళు, వర్షిషింగ్‌లు మరియు ప్రత్యేకముగా వుంచిన యితర బట్టలు.

రండి, ఈ రోజే మీకు నచ్చినవి ఎంచుకోండి!

అన్ని కేలి-షాప్‌ల వద్ద లభించును.

cali—cloth

Shilpi2 CM 69/76 A Tel.

కేలి షాపులు: ★ సికిందరాబాదు: 45 ఏ, ఎం. జి. రోడ్. ★ హైదరాబాదు: 4/1—851 అబిడ్ రోడ్. ★ విశాఖపట్నం: నేవల్ బిల్డింగ్స్, మెయిన్‌రోడ్. ★ విజయవాడ: కాళేశ్వరరావు రోడ్, గవర్నరుపేట.

దక్షిణ మధ్య రైల్వే

క్లెయిములతో పాటు క్లెయిములు మరియు డాక్యుమెంట్లు యెలా దాఖలు పరచాలి ?

రైల్వేద్వారా వంపిన సామానులు మరియు పార్శిళ్ళు మిస్ అయినా, చెడిపోయినా, తక్కువైనా మరియు అందకపోయినా ఆ సందర్భంలో పరిహారంకోసం కోరే క్లెయిము నోటీసు బుక్కింగు తేదీనుండి ఆరునెలలోగా ఆయా సరుకులు చేరు స్టేషనుకు చెందిన రైల్వేయొక్క చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసరునకు తప్పకుండా రిజిష్టరు పోష్టుద్వారా చేరునట్లు పంపవలెను. రిజిష్టరు పోష్టుతో దాఖలపరచిన తిరుగు రసీదు బుకింగు వివరాలు, నకలులో క్లెయిములను దాఖల చేస్తున్నదీ లేనిదీ వంటి అన్ని వివరాలు తెలియ జేయాలి. అటువంటి క్లెయిము నోటీసుపై పూర్తి బుకింగు వివరాలు అనగా: రైల్వే రశీదు నెంబరు, ఇన్‌వాయిస్ నెంబరు / పార్శిలు లే—బిల్లు నెంబరు, బుకింగు తేదీ, ఏ స్టేషనునుండి ఏ స్టేషనునకు మరియు వస్తువు, క్లెయిముయొక్క విలువ, వాస్‌డెలివరీ, పాక్షిక డెలివరీ, తరుగుదల లేక చెడిపోవుట వంటివి ఏవి జరిగితే అవన్నీ తెలుపుతూ ఈ దిగువ డాక్యుమెంట్లను ధృవపరుస్తూ క్లెయిమును త్వరితంగా పరిష్కరించేందుకు పంపవలెను.

1. సామానులు / పార్శిలు / లగేజిపూర్తిగా అందకపోయిన సందర్భంలో ఒరిజినల్ ఆర్.ఆర్./ పార్శిలు లే—బిల్లు / లగేజి టిక్కెట్టు.
2. వాస్తవ / అసెస్‌మెంటు డెలివరీల మీద కన్‌సైనుమెంటు సామానులు / పార్శిలు / లగేజి ఎక్కడ డెలివరీచేస్తే ఆయా గూడ్సు ఇన్‌స్పెక్టరు / హెడ్ పార్శిలు క్లర్క్ / చీఫ్ గూడ్స్ క్లర్క్‌చే జారీ చేయబడిన షార్టేజి / డేమేజి యొక్క ఒరిజినల్ సర్టిఫికేటు.
3. ఒరిజినల్ బిల్టీ / వట్టి.
4. రైల్వే రశీదు / పి. డబ్ల్యు. బిల్లుమీద మీరు కన్‌సైనీ లేక కడపటి ఎండార్సీ కానియెడల, మీరు కాంపెన్‌సేషన్ క్లెయిము పొందుటకుగాను, నష్టపరిహారం కోసం కోరే క్లెయిము నోటీసు బుక్కింగు తేదీనుండి ఆరునెలలోగా ఆయా సరుకులు చేరు స్టేషనుకు చెందిన రైల్వేయొక్క చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసరునకు తప్పకుండా రిజిష్టరు పోష్టుద్వారా చేరునట్లు పంపవలెను. రిజిష్టరు పోష్టుతో దాఖలపరచిన తిరుగు రసీదు బుకింగు వివరాలు, నకలులో క్లెయిములను దాఖల చేస్తున్నదీ లేనిదీ వంటి అన్ని వివరాలు తెలియ జేయాలి. అటువంటి క్లెయిము నోటీసుపై పూర్తి బుకింగు వివరాలు అనగా: రైల్వే రశీదు నెంబరు, ఇన్‌వాయిస్ నెంబరు / పార్శిలు లే—బిల్లు నెంబరు, బుకింగు తేదీ, ఏ స్టేషనునుండి ఏ స్టేషనునకు మరియు వస్తువు, క్లెయిముయొక్క విలువ, వాస్‌డెలివరీ, పాక్షిక డెలివరీ, తరుగుదల లేక చెడిపోవుట వంటివి ఏవి జరిగితే అవన్నీ తెలుపుతూ ఈ దిగువ డాక్యుమెంట్లను ధృవపరుస్తూ క్లెయిమును త్వరితంగా పరిష్కరించేందుకు పంపవలెను.
5. సరుకులు / పార్శిలు / లగేజి పూర్తిగా అందకపోయినచో సదరు విషయమునకు పోయిన పత్రము లేక బుక్‌చేసిన సామానులు / పార్శిలు / లగేజి యొక్క కొంతభాగమను పాకేజి / పాకేజీలు షార్ట్ డెలివరీతో అందిన యెడల, అప్పుడు ఏదైనా పరిహారము వెల్లించిన యెడల సదరు పరిహారము వాపసు చేయవలసి యుండును.
6. ఒరిజినల్ ఆర్. ఆర్. / పి. డబ్ల్యు. బిల్లు / బి. టి. పోయినయెడల, చెడిపోయినయెడల క్లెయిం / అన్‌స్టాంప్డ్ టారిఫ్ నిబంధనల ప్రకారం ఇండెమినిటీ నోటు అవసరమగును.

లిమైండర్లు పంపినప్పుడుపూర్తి మరియు నిజమైన బుక్కింగు వివరములు మరియు క్లెయిమ్స్ కార్యాలయపు రిఫరెన్సు నెంబరు తప్పక వ్రాయవలెను. ఈ వివరముల వల్ల క్లెయిములు త్వరితముగా పరిష్కారమగుటకు సహాయపడును.

చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్,
సికింద్రాబాదు.

Pub 400 / 76—77.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కాకినాడ

[illegible]

డివిజను నెం. 1 [illegible]

టెండరు నోటీసు నెం. 8/76-77 తేది 15-12-76

[illegible]

[illegible]

క్ర.సం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ఫారం అమ్మే తేదీలు	టెండరు స్వీకరించే తేదీ	టెండరు తెరవు తేదీ	కమిటీ అనుమతి
1	2	3	4	5	6	7
1.	నాగార్జునసాగరు కుడి కాలువ [illegible] కాలువ కి.మీ.22.87 [పై. 14.1.460] వద్ద 4.0 అడుగుల డ్రాప్ 5 పైపు డ్రాప్ కట్టుట	1450	[illegible]	[illegible]	[illegible]	[illegible]
2.	డిటో కి.మీ. 7.41 [పై. 4.4.546] వద్ద సింగిల్ లేన్ వంతెన కట్టుట.	1050	[illegible]	[illegible]	[illegible]	[illegible]
3.	డిటో కి.మీ.13.74 [పై. 8.4.440] వద్ద రోడ్ స్లూయిస్ కట్టుట.	70	[illegible]	[illegible]	[illegible]	[illegible]
4.	డిటో కి.మీ.12.85 [పై. 1.5.140] వద్ద రోడ్ అండర్ టేక్ స్లూయిస్ కట్టుట.	45	[illegible]	[illegible]	[illegible]	[illegible]
5.	డిటో కి.మీ. 2.85 [పై. 1.5.140] వద్ద రోడ్ అండర్ టేక్ స్లూయిస్ కట్టుట.	70	[illegible]	[illegible]	[illegible]	[illegible]
6.	డిటో కి.మీ.3.45 [పై. 2.0.070] [illegible]	150	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible] [illegible] 077 [పై. 2.4.950] వద్ద [illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible] కి.మీ. 4.07 [పై. 2.4.950] [illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

[illegible]

డివిజను నెం. 1
ఇంగోలు.



భారతీయ వ్యవసాయ పరిశోధనాసంస్థ ఈనెల 17 న వ్యవసాయ విశ్వవిద్యాలయములో సమాతన వ్యవసాయ పరికరముల ప్రదర్శనము, వ్యవసాయ శాస్త్రజ్ఞుల సదస్సు జరిపింది. ఆ సందర్భంలో శాస్త్రజ్ఞులు రైతులతో తీసినచిత్రం ఇది.

వరద బాధితుల సహాయ నిధికి రు. 3 లక్షలు పోలీసు సిబ్బంది విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 21 : వరద బాధితుల సహాయ నిధి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలకు చెందిన పోలీసు సిబ్బంది, తమ ఒకరోజు వేతనం క్రింద 3 లక్షల రూపాయలు ఇచ్చారు.

రాష్ట్ర పోలీసు 16 వ క్రీడోత్సవాల ముగింపు సమావేశంలో ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుకు ఈమొత్తానికి చెక్కును అందజేశారు. ఈ మొత్తం మొదటి దఫాయేనని ఇంకా పెద్ద మొత్తాన్ని పోలీసు సిబ్బంది వరద బాధితులకు అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు సిబ్బంది వారి విధులు, కర్తవ్య నిర్వహణను మార్చుకోవాలని పోలీసు సిబ్బందిని ముఖ్యమంత్రి కోరారు.

రాష్ట్రంలోని కోస్తా జిల్లాలలో ఇటీవల సంభవించిన తుఫాను సమయంలో పోలీసు సిబ్బంది చేసిన సేవలను ప్రశంసిస్తూ, పోలీసు సిబ్బంది, శాంతి భద్రతలను అమలు పరచే విభాగంగాకుండా ఒక సంక్షేమ సేవా విభాగంగా పనిచేయాలని ఆయన అన్నారు రాష్ట్రంలో సత్కరైటు ఉద్యమాన్ని అణచివేయటంలో మిగతా రాష్ట్రాలలో కన్నా బాగా పని చేసిందని పనిచేస్తామనేని నగర్యంగా చెప్పగలమన్నారు.

రాష్ట్ర పోలీసు శాఖ గ్రామాలను దత్తత చేసుకొనే పథకాన్ని ప్రవేశ పెట్టటం వలన పోలీసులకు ప్రజలలో సన్నిహిత సంబంధాలు పెంచుకోవటానికి దోహదం చేసిందని ఆయన అన్నారు. తాము టీవల గంటూరు, అనంతపురం జిల్లాలలో పర్యటించినపుడు కొంత మంది గ్రామ ప్రజలు గ్రామాలలో పోలీసు స్టేషన్ల భవనాల నిర్మాణానికి అనుమతి చూపారని చెప్పారు. ఇట్లాగే మిగిలిన చోట్లకూడా పెద్ద సంఖ్యలో ముందుకు వస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మన రాష్ట్రంలో పోలీసు శాఖ అన్నిరాష్ట్రాలలో కంటె మిన్నగా పని యాలనే ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు. ఈ క్రీడోత్సవాలలో పాల్గొని బహుమతులు పొందిన విజేతలకు ఆయన అభినందనలు తెలిపారు.

ఐ. జి. శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రం మొత్తం మీద పోలీసు సిబ్బందికి చెందిన 2 వేలమంది కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొన్నట్లు తెలియ జేశారు. గ్రామాలు దత్తత చేసుకొనే పథకాన్ని అమలు పరచే విషయంలో ముందుకు వచ్చి కృషి చేసిన అదిలాబాదు కలెక్టరు శ్రీ అర్సాను అభినందించారు. మనదేశంలో క్రీడల స్థాయి దిగజారి పోయిందని, అందువలన స్థాయిని పెంచటానికి ప్రభుత్వంతోపాటు క్రీడామండలి, క్రీడా సంఘాలు పూనుకోవాలి కోరారు.

శ్రీమతి మంగాయమ్మ వెంగళరావు విజేతలకు బహుమతులు వంచి పెట్టారు.

ఆఖరిలో పోలీసు ట్రాన్సుపోర్టు ఆర్గనైజేషన్ వారు మోటారు సైకిళ్లపై చేసిన ప్రదర్శనం ప్రేక్షకులను ఆహ్లాదపరచింది.

రు. 100 కోట్ల కేంద్ర రుణాల ప్రకటన

బొంబాయి, డిశంబరు 22: సూర్కాట్లు రు. 100 కోట్ల మేరకు రెండు రుణాలు తీసుకోదలచినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం నాడు ప్రకటించింది.

మొదటి రుణాన్ని 99.25 శాతానికి జారీ చేస్తారు. దీనిమీద 6 శాతంవడ్డీ ఇస్తారు. 1993 జులై 26న అప్పు తీర్చేస్తారు. ఇది స్వల్పకాల బుణం ఇలాంటి బుణం తీసుకోడం ఈయేడాదిలో ఇది3వసారి.

రెండవ బుణాన్ని పూర్తి విలువకు జారీ చేస్తారు. దీనిమీద వడ్డీ 6నర శాతం. అసలు ఫాయిదాలను 2003 జులై 26న చెల్లిస్తారు. ఇది దీర్ఘ కాలిక బుణం.ఈ యేడాదిలో ఇలాంటి బుణం తీసుకోడం ఇది రెండవ సారి.

డిశంబరు 28 నుంచి 30వ తేదీదాకా ఈ బుణాలు సేకరిస్తారని, అయితే రెండు బుణాలక్రింద కావలసిన 100 కోట్లు లభించగానే వీటిని మూసివేస్తారని రిజర్వు బాంకు ఒక ప్రకటనలో తెలియ చేసింది. కావలసిన దానికంటే 10 శాతం అధికంగా తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. బాంకులు, ఆర్థిక సంస్థలదగ్గర బాగా నిధులున్నందున ఈ బుణాలు తీసుకోడం ప్రారంభించిన గంటలోనే అవసరమైన మొత్తం లభించగల దనుకుంటున్నారు. ఇటీవల బొంబాయి నగర పాలక సంఘం ఒక బుణాన్ని ప్రకటించగా అనుకున్న దానికి 15రెట్లు లభించింది.

జనతా ప్రమాద బీమా సొమ్ము బాంకుల్లో డిపాజిట్‌కు సూచన

బొంబాయి, డిశంబరు 22 : జనతా ప్రమాద బీమా పథకం క్రింద పాలసీదార్లకు చెల్లించే బీమా మొత్తం ఒకేసారి చెల్లించడం మానవలసిందని సాధారణ బీమా సంస్థల కేంద్ర అర్థిక శాఖ సలహా ఇచ్చింది. హిందూస్థాన్ టైర్ కంపెనీలో జనతా ప్రమాద బీమా పథకం అమలు ప్రారంభించిన సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి సుశీలా రోహాట్గీ ఈ విషయం తెలియ చేశారు.

అనివార్య కారణాలవల్ల ఆమె స్వయంగా ఈ ఉత్సవంలో పాల్గొన లేక పోయారు. అయితే ఆమె ఉపన్యాసాన్ని మరొకరు చదివి వినిపించారు. ఒకేసారిగా బీమా మొత్తాన్ని పాలసీ దార్లకు ఇచ్చే బదులు, ఏదో ఒక జాతీయ బాంకులో ఆ మొత్తాన్ని అయిదేళ్లు అంతకు మించి డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీ మాత్రమే పుచ్చుకోవలసిందిగా పాలసీదార్లను ప్రోత్సహించేందుకు బీమాసంస్థ అంగీకరించిందని ఆమె తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు. డిపాజిట్‌కాలం చెల్లిపోయాక ఆ మొత్తాన్ని ఒకేసారి గాని, వాయిదాలలో గాని తీసుకోవచ్చునని కూడా వారికి సలహా ఇవ్వడానికి అంగీకరించిందని చెప్పారు.

మోటార్ సైకిల్ వాడేవారి హెల్మెట్లకు గిరాకీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21: స్కూటర్లు, మోటారుసైకిళ్లు మొదలైన వాహనాలు నడిపే పౌరులు రోడ్డు ప్రమాదాల్లో ఏటా వందలాదిమంది ప్రాణాపాయం నుంచి రక్షించుకోవడంకోసం శిరస్సులకు హెల్మెట్లు ధరించే పద్ధతి జనవరి నుంచి హైదరాబాదులో శాఖ నిర్బంధం చేయడంతో రాజధానిలో లక్షన్నొత్తుగా హెల్మెట్లకు గిరాకీ పెరిగింది.

పలు రాష్ట్రాల్లో ఈ పద్ధతి అప్పుడే అమలులోకి వచ్చింది. మన రాష్ట్రంలో విజయవాడలో కూడా కట్టుదిట్టంగా దీనిని ఆచరణలో పెట్టేందుకు త్వరలోనే ఒక ఆర్డినెన్సు జారీకావచ్చునని పోలీసు అధికారి ఒకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో అన్నారు. రాజధానికి సంబంధించినంతవరకు ముందుగా నగర పోలీసు కమీషనరు ఒక ఉత్తరువు జారీ చేశారు. ఈ పద్ధతిని రాజధాని పౌరులు ఆచరించడానికి జనవరి నుంచి ఒకనెల రోజుల వ్యవధిని కల్పించారు. ఈ వ్యవధిలోగా ఆచరించనివారు శిక్షార్హులు అవుతారు.

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల్లో బస్సు, విక్కీ మొదలైన వాహనాలు నడిపే వారికి కూడా ఈ ఉత్తరు వర్తిస్తుందని ఆ అధికారి చెప్పారు. స్కూటర్లు, మోటారు సైకిళ్లు, బస్సు, విక్కీలు అన్నీ కలిపి రిజిస్టరు అయివున్నవి జంటనగరాల్లో 28 వేలు వరకు వుంటాయని అంచనా.

ఈ పరిణామంతో హెల్మెట్లకోసం పెరుగుతున్న గిరాకీతోబాటు రాజధానిలో రెండు మూడు కంపెనీలు, ఢిల్లీకి చెందిన కొన్ని కంపెనీలు హెల్మెట్ల ఉత్పత్తిని అధికం చేసి, మార్కెట్టులో వాటి సమ్మిళితాన్నాయి. అయితే ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని వ్యాపారులెవరూ అక్రమమార్గాలు లేని హెల్మెట్లు ప్రజలకు అంటగట్టకుండా చూచేందుకు కూడా పోలీసు శాఖ కొన్ని జాగ్రత్తలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నదనీ, బుధ, గురు వారాల్లో కొందరు హెల్మెట్ ఉత్పత్తిదారులతో ఈ సందర్భంగా చర్చలు జరుగబోతున్నట్లు కూడ పోలీసు అధికారి తెలిపారు.

సంజయ్‌కి ఘన స్వాగతం: నగర కాంగ్రెస్ విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 22 : శ్రీ సంజయగాంధి శుక్రవారం నాడు సాయంత్రం 8—15 కు వచ్చినపుడు బేగంపేట విమానాశ్రయంలో కాంగ్రెస్ వాదులు, పార్టీ మహిళా, యువజన విభాగాలవారు, ఇతర సాంఘిక సంస్థలవారంతా ఆయనకు ఘన స్వాగతం ఇవ్వాలని నగర కాంగ్రెస్ సోమవారంనాడు సమావేశమై విజ్ఞప్తి చేసింది. తరువాత నిజాం కళాశాల ఆవరణలో జరిగే బహిరంగ సమావేశానికి అధిక సంఖ్యలో అంతా పోజరుకావాలని కోరింది. నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎం. రాజు ఈ సంగతి ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేశారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకొత్తూరు సీతయ్య గుప్త అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులు, శాసనసభ, శాసన మండలి, పార్లమెంటు సభ్యులు తదితరులు హాజరైనారు. కేంద్ర సహకార సహాయమంత్రి శ్రీ బి. వెంకటస్వామి, రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య, శ్రీయుతులు ఎం. ఎ. షుకూరు, మహమ్మద్ ఖాదర్‌ఖాన్, బి. ఎం. రాజు, ఎస్. యాదగిరి, నాగరకృష్ణ, వి. హనుమంతరావు వేద ప్రకాష్ దుసాజు, రాజిరెడ్డి, ఉమా మహేశ్వరరావు, సి. ఎర్రన్న, డా. జతాసింగ్, శ్రీమతులు మహబూదీన్ అహమద్, ప్రమీలా టి. శాంతాబాయి, అజీదా బిల్‌గ్రామి ప్రభృతులు కూడా మాట్లాడారు.

హైదరాబాదు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నేమిగిరావు, కార్యదర్శి డా. మనోహర్ కూడా ఇలాంటి విజ్ఞప్తి నొకదానిని సమర్పించారు. నగరంలో పలు ప్రాంతాలనుంచి బస్సులు లారీలు ఇందుకు ఏర్పాటుచేసి రాకపోకలకు సౌకర్యం కల్పించారని చెప్పారు.

ఆంధ్రబ్యాంకు సంఘం కార్యదర్శి శ్రీ బి. స్వామి, రాష్ట్ర ముదిరాజ యువజన సంఘాధ్యక్షుడు శ్రీ పి. విజయకుమార్ ముల్కి, హైదరాబాదు గుమాస్తా సంఘం కార్యదర్శి శ్రీ బి. మహేంద్రశాస్త్రి తమ తమ సంఘాల సభ్యులను కూడా శ్రీ సంజయగాంధికి స్వాగతం ఇవ్వడాని విమానాశ్రయానికి రావలసిందని కోరారు. శ్రీ మహేంద్రశాస్త్రి దుకాణాలను సాయంత్రం 6 గంటలకే మూసివేయవలసిందని వాటి యజమానులను కోరారు.

లఘు పరిశ్రమల మంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 22: లఘు పరిశ్రమల మంత్రి శ్రీ వై. నారాయణస్వామి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీ సంజయ్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావులో కలసి యిటీవల తుఫానుకు గురి అయిన ప్రాంతాలలో పర్యటించేందుకు ఈ నెలారం ఉదయం—11—00 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు గ్రామాన్ని సందర్శిస్తున్నారు. ప్రజలు వేలాది సంఖ్యలో స్వాగతం చెప్పాలనీ, తుఫాను మూలంగా తమకు జరిగిన నష్టాలను గూర్చి వారికి నివేదించుకోవాలని కోరుతున్నాను.

బెంగాల్ పరిస్థితి: శ్రీమతి గాంధితో బారువా చర్చలు

న్యూఢిల్లీ, డిశంబరు 22 : కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా మంగళవారం ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకొని పశ్చిమ బెంగాల్ పరిస్థితిని గురించి చర్చించారు.

అంతకుముందు ఆరుగురు మంత్రులతో సహా బెంగాల్ నాయకులు కాంగ్రెసు అధిష్ఠాన వర్గం సభ్యులను కలుసుకున్నారు. దేశీయాంగ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిని కలుసుకొని తమ అభిప్రాయాలు తెలియ జేశారు. దలిరిమిలాచారు శ్రీఓం మెహతాను — శ్రీ ప్రణబ్ ముఖర్జీ శ్రీ డి. ఏ. చటోపాధ్యాయుల సమక్షంలో కలుసుకున్నారు. శ్రీ జగ్జీవన్ రామ్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం గానర్నను కూడా కలుసుకున్నారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ తమ కలకత్తా ప్రయాణాన్ని మళ్లీ వాయిదా వేసుకున్నారు.

త్వరలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు

న్యూఢిల్లీ, డిశంబరు 22: భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అంబికా సోనీ నిర్ణయం ప్రకారం అన్ని రాష్ట్రాలలోనూ త్వరలోనే సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని ప్రధాన కార్యదర్శి శ్రీ గణేష్ అజాద్ సోమవారంనాడు ఇక్కడ చెప్పారు.

నిర్ణయించబడిన లక్ష్యం మేరకు వెంటనే సభ్యులను చేర్చవలసిందిగా రాష్ట్ర విభాగాలను ఆదేశించడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్‌లో మొట్టమొదట స్థానిక ఎన్నికలు జరుగుతాయని, అక్కడ సభ్యులను చేర్చే కార్యక్రమం డిసెంబరు 30కి పూర్తవుతుందని ఆయన చెప్పారు. జనవరి 15న సభ్యత్వానికి సంబంధించిన పారము అందజేయవలసి వుంటుందన్నారు.

గ్రామీణ విద్యుదీకరణకు రు.600 కోట్లు పైగా బుణాలు

న్యూఢిల్లీ, డిశంబరు 22 గ్రామీణ ప్రాంతాల విద్యుదీకరణకు గ్రామీణ విద్యుదీకరణ సమకూర్చిన బుణసహాయం రు. 600 కోట్లు దాటింది. 12 రాష్ట్రాల్లో మరో 40 కొత్త పథకాలకు రు. 13.12 కోట్లను సంస్థ మంజూరు చేసింది.

ఈ కొత్త పథకాల అమలు వల్ల 2478 గ్రామాలు, 11900 వ్యవసాయం పంపుసెట్లు, గ్రామీణ ప్రాంతాలలోని 1470 లఘువరిశ్రమలకు విద్యుత్తు లభిస్తుంది. ఈ పథకాలకు ఇచ్చే బుణాలతో సహా ఈ సంస్థ మంజూరు చేసిన మొత్తం బుణసహాయం రు. 604.25 కోట్లు దాటింది.

గ్రామీణ ప్రాంతాలలో కొత్త తరహా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించి వెంటనే ఉత్పత్తి ప్రారంభించడానికి వీలైన పథకాలు ఎక్కువగా ఉండటం ఒక విశేషం.

గ్రామీణ విద్యుదీకరణ, అభివృద్ధిపై ప్రాంతీయ స్థాయిలో జరిగిన సదస్సుల వివరాలు దీపావళి పండుగ సందర్భంగా ఇవ్వబడ్డాయి. ఇవి ఫిషర్సులమేరకు, గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామిక వాడలకు సంబంధించి నాలుగు పథకాలు, దండిగా పంపుసెట్లకు విద్యుత్ సరఫరాచేసి గ్రామాలలో ఉద్యోగావకాశాలు విస్తృత పరచడానికి అవకాశం కల్పించబడింది. ఇదిగాక వెనుకబడిన, అంతగా అభివృద్ధి చెందని ప్రాంతాల సాంఘిక ఆర్థికాభివృద్ధికి సంబంధించిన పథకాలు 19 ఉన్నాయి.

ఇంతవరకు 21 రాష్ట్రాలలో 1389 ప్రాజెక్టులకు ఈ సంస్థ బుణాలు మంజూరుచేసింది. వీటిక్రింద 1,10,000 గ్రామాలకు, 8,16,000 వ్యవసాయం పంపుసెట్లకు, 1,26,000 గ్రామీణ పరిశ్రమలకు విద్యుత్తు లభించడమో, త్వరలో లభించ నుండటమో జరిగింది. ఇదిగాక 30 లక్షల ఇళ్లకు, 5,20,000 వీధి దీపాలకు ఈ పథకాలవల్ల విద్యుత్ లభిస్తోంది.

RADIANT
ఫ్లి. వి. సి. కేబుల్స్ తయారీదారులు
తయారీలో కేబుల్స్ వారి ఇతర ఉత్పత్తులు
• జాపర్ వైరింగ్ కిట్
• ఇండస్ట్రియల్ వైరింగ్
• అగ్రికల్చరల్ వైరింగ్
• బిన్డ్ కాపర్ కేబుల్స్
• ఫ్లెక్సిబుల్ కేబుల్స్
• సింగిల్ కోర్ అండ్ 2-కోర్ కేబుల్స్
• కాపర్ అండ్ అల్యూమినియం కండక్టర్స్
అన్ని ప్రధానమైన ఎలక్ట్రికల్ హార్డువేరులలో లభించును.
Shruti/REC/7639



సహకార సంస్థలు మార్కెటింగ్ ఫెడరేషన్, అగ్రో ఇండస్ట్రీస్ మరియు ఎఫ్.సి.ఐ. వారి డీలర్లవద్ద దొరుకును.
మార్కెటింగ్ విభాగము
FCI
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ) ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస
5-10-175 ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్-500 004
సుఫలా
Kran

అట్లాస్
ఉత్తమరకం బైసికిల్
పిల్లల
బైక్స్‌లో మూడుకొత్తసైజులు వస్తున్నాయి.

అట్లాస్ యిప్పుడున్న రకాలకి. 30, 35 & 40 cms. కొత్తగామూడు సైకిళ్ళను చేరుస్తాంది.
అట్లాస్‌కు వుండేనాణ్యతతోనూ. గేరింతతోనూ కన్నులు మిరిమిట్లు గొలిపే రంగులతోనూ సరసమైనవంకు అత్యమవుతున్నాయి.
నిజంగా యిది మంచి ఎంపిక.
అట్లాస్ ఇండియాలో పిరిమిగా అమ్మకం జరుగుచున్నది.
JAISONS

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

గ్రామ్సు: Textprint
ఫోను: 38431.

ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్,
ఏ. పి. గవర్నమెంటు టెక్స్ బుక్ ప్రెస్,
హైదరాబాదు—500004.

టెండరు నోటిఫికేషన్

Rc. No. P 1/8030 / 76. తేదీ: 14—12—1976

ప్రెస్ స్టోర్సుకు కావలసినటువంటి ఈ దిగువ తెల్పిన సామాగ్రిని సప్లై చేయుటకు తక్కువ కొటేషన్లను కవరుపై పూర్తి వివరములతో గల డూప్లికేటులో కోరబడుచున్నవి.

టెండరు ఎంక్వైరీ నెం. & స్టోర్సు	మునింపు లేది మరియు సమయము	తెరువబడు తేదిమరియు సమయం	టెండరు ఫారమ్ ఖరీదు	టెండరు ఫారము అమ్మ ....బడు ఆఖరు తేది.... బయట	/ స్థానిక — స్వయముగా
1	2	3	4	5	6
లిత్‌రోల్ ఫిల్మ్ 5 రీళ్ళు.	10.1.77 నాడు మధ్యాన్నం 3 గం. లు	10.1.77 నాడు సాయం తం 4 గం. లు	రు. 3.12	4.1.77	6.1.77

గమనిక: 1. స్పెసిఫికేషన్ మరియు సామాన్య షరతుల యొక్క నిబంధనల పూర్తి వివరములు గల్గియున్న టెండరు ఫారములను అకౌంట్స్‌ఆఫీసర్, ఏ. పి. గవర్నమెంటు, టెక్స్‌ట్‌బుక్ ప్రెస్, హైదరాబాదువారిపేర్న పొందిన డిమాండ్ డ్రాఫ్ట్‌లను దాఖలువరుస్తూ పై చిరునామానుండి పొందవచ్చును. ఖజానాలలో దిగువ తెల్పిన హెడ్ ఆఫ్ అకౌంట్‌లలో జమచేయబడగల చలాన్లు కూడ అంగీకరింపబడును.

మేజర్ హెడ్: 077— ఎడ్యుకేషన్

మైనర్ హెడ్: బి. సెకండరీ.

సబ్—హెడ్: (ii)(సి) ఏ. పి. గవర్నమెంటు టెక్స్‌ట్‌బుక్ ప్రెస్ సేల్ ఆఫ్ టెండర్ ఫారమ్సు.

2. టెండరు ఫారమ్‌యొక్క ఖరీదు వాపసు ఇవ్వబడదు.

డైరెక్టర్.

వస్తు ప్రమాణాల సంస్థ లక్ష్యం: డైరెక్టర్ జనరల్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 22 : ఇళ్లలో వాడే విద్యుత్ పరికరాలను ఉత్పత్తి చేసే వారు 1977 జూలైనుండి విధిగా ప్రమాణాల సంస్థ సర్టిఫికేట్ పొందవలసి వుంటుంది.

భారత ప్రమాణాల సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. ఎస్. కృష్ణమాచార్ మంగళవారం సాయంత్రం ఇక్కడ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు. వినిమయ దారుల వస్తువులను విరివిగా, ప్రమాణాల సంస్థ సర్టిఫికెట్ పరిధిలోకి తేవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

వినిమయ దారులకు రక్షణకల్పించడమే తమ సంస్థ ధ్యేయమని ఆయన అన్నారు. 6వ పంచవర్ష ప్రణాళికా కాలంలో జరిగే పారిశ్రామికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వివిధ వస్తువుల ప్రమాణాలను పెంపొందించేందుకు, తమ సంస్థ ఒక పంచవర్ష ప్రణాళికను రూపొందిస్తున్నట్లు శ్రీ కృష్ణమాచార్ వివరించారు.

తమ సంస్థ ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువులలో, 5 శాతం వస్తువుల మేరకు ప్రమాణిక సర్టిఫికేట్లను యిస్తున్నదని, వచ్చే 5నుండి 7 ఏళ్లలో 25 శాతం పారిశ్రామిక, వినిమయ దారుల వస్తువులను ప్రమాణిక సంస్థ పరిధిలోకి తీసుకురావాలని సంకల్పమని ఆయన అన్నారు.

వస్తు ప్రమాణాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా ఎంతో కృషి జరుగవలసి వుందని ఆయన చెప్పారు. భారత ప్రమాణాల సంస్థ ఆంధ్రప్రదేశ్ శాఖ వచ్చేయేడాది దశాబ్దాన్ని పూర్తి చేస్తున్న సందర్భంగా వచ్చే ఉత్సవం జరుగనలదని శ్రీ కృష్ణమాచార్ తెల్పారు. ఈ సంస్థ రాష్ట్ర శాఖ సలహా సంఘం సమావేశం సందర్భంగా ఆయన ఇక్కడకు వచ్చారు. సలహా సంఘం సమావేశాలు ఇకనుండి ఏడాదికి రెండు పర్యాయాలు జరుపాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే కార్యాచరణ సంఘం సమావేశాలు ప్రతి మూడు నెలల కొకసారి జరుగుతాయి.

సాధ్యమైనంత ఎక్కువ మంది పారిశ్రామికులను సంస్థ సభ్యులుగా చేర్చడానికి యత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. వివిధ పరిశ్రమలు తమ ఉత్పత్తులలో ప్రమాణాలను పెంపొందించేందుకు తమ సంస్థ సలహా, సహకారాలను అందచేయగలదు ఆయన అన్నారు.

విదేశాలకు ఎగుమతి చేసే భారతీయ వస్తువుల ప్రమాణాలు గురించి వస్తున్న ఫిర్యాదుల గురించి శ్రీ కృష్ణమాచార్ ప్రస్తావించి, ఆ వస్తువుల ప్రమాణాన్ని పరిరక్షించడానికి గాను అవి నౌకలకు ఎక్కించడానికి ముందే తమ సంస్థ తనిఖీచేసి, సర్టిఫికేట్ జారీ చేయాలని నిర్ణయించినట్లు తెల్పారు. మన వస్తువులు పటిష్టంగా సంచులలో నింపబడడానికి, పాకింగ్ పద్ధతులను మెరుగు పరచడ అవసరమని ఆయన అన్నారు.

త్రాగేనీటి సప్లయి రెట్టింపు కావలసిన అగత్యం

అట్టావా, డిసెంబరు 22 : ప్రపంచ అవసరాలను తీర్చడానికి 1990 నాటికి త్రాగేనీటి సప్లయి రెట్టింపు కావలసి ఉన్నదని ఐక్యరాజ్యసమితి ప్రతినిధి ఒకరు సోమవారం ఇక్కడ తెల్పారు.

దీనికి తోడు ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో పదేపదే ఏర్పడుతున్న దుర్భిక్షాన్ని వారించడానికి సేద్యావసరాలకు తగినంత నీరు లభించేట్లు చూడటానికి మరో లక్ష మిలియన్ డాలర్లు ఖర్చుపెట్టాల్సి ఉన్నదని శ్రీ యాహియా అబ్దుల్ మజీద్ చెప్పారు.

దుర్భిక్ష సమస్యను గురించి ప్రచారం జరపడానికి ఆయన కెనడాకు వచ్చారు. కొన్నిదేశాలలో నీళ్ళు పారలి పారుతూ ఉండగా నూడాన్ వంటి మరికొన్ని దేశాలు నీళ్ళు తరబడి దుర్భిక్షంతో బాధపడుతున్నాయని ఆయన తెల్పారు.

కెనడా, అమెరికాలలో నీటి నిల్వలు విస్తారంగా ఉన్నాయని, కాని వాటిలో అనేకం కలుషితమై ఉన్నాయని ఆయన చెప్పారు.

దుర్భిక్ష నివారణకు అభివృద్ధి చెందిన దేశాలు, వర్ధమాన దేశాలు సహకరించాలని కోవడం ఒక్కటే మార్గమని ఆయన తెల్పారు.

సీడెడ్ హక్కుదార్లు: శ్రీ శివనందినీ మూవీస్, నంద్యాల, రిలీజు: త్రూ రమణ మూవీస్, కడప. నెల్లూరు: శ్రీ నవభారత్ ఫిలింస్, నెల్లూరు గుంటూరు: శ్రీ కృష్ణా ఎంటర్‌ప్రైజెస్, గుంటూరు. కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు: రిలీజు త్రూ శ్రీ బాలాజీ పిక్చర్స్, విజయవాడ. నైజాం, శ్రీకాకుళం హక్కుదార్లు: అన్నపూర్ణ ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ.







Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna. Phones: 36992 & 35867.